# సువార్తలు

మూడవ పాఠము

## మార్కు సువార్త

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
నేపథ్యము ........ 1
గ్రంథకర్త ........ 1
సాంప్రదాయ అభిప్రాయము ........ 2
వ్యక్తిగత చరిత్ర ........ 3
వాస్తవిక శ్రోతలు ........ 5
ఆదిమ సంఘ సాక్ష్యము ........ 5
సువార్త యొక్క వివరాలు ........ 6
సందర్భము ........ 7
కాలము ........ 7
ఉద్దేశము ........ 8
ఆకృతి మరియు విషయ సూచిక ........ 10
మెస్సీయను గూర్చిన ప్రకటన ........ 10
మెస్సీయ యొక్క శక్తి ........ 11
ఉపోద్ఘాతము ........ 12
కపెర్నహూము సమీపమున ........ 13
గలిలయ ప్రాంతము ........ 15
గలిలయ ఆవల ........ 17
మెస్సీయను గూర్చి అపొస్తలుల యొక్క ధృవీకరణ ........ 20
శ్రమనొందుచున్న మెస్సీయ ........ 21
సిద్ధపరచుట ........ 21
ప్రతిఘటన ........ 24
అనుభవము ........ 26
మెస్సీయ యొక్క విజయము ........ 28
ముఖ్య అంశాలు ........ 29
శ్రమనొందుచున్న సేవకుడు ........ 30
యూదు అంచనాలు ........ 30
యేసు పరిచర్య ........ 32
సరైన స్పందన ........ 34
జయించుచున్న రాజు ........ 37
ప్రకటించబడిన రాజ్యము ........ 37
ప్రదర్శించబడిన శక్తి మరియు అధికారము ........ 38
జయించబడిన శత్రువులు ........ 40
ముగింపు ........ 42



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సువార్తలు

మూడవ పాఠము

మార్కు సువార్త

## ఉపోద్ఘాతము

ప్రతిరోజు, కేవలము క్రీస్తును వెంబడించుట వలన వేలమంది క్రైస్తవులు హింసించబడుతున్నారు. రోజువారిగా, లక్షలాదిమంది విశ్వాసులు తమ ఆస్తిని జప్తిచేసే అవకాశాలను ఎదుర్కొంటున్నారు; వారి నాయకులు కొట్టబడుతున్నారు మరియు చెరలో పెట్టబడుతున్నారు; మరియు వారి కుటుంబాలకు హాని కలుగుతుంది, వారు అపహరించబడుతున్నారు, లేదా హత్యకు గురౌతున్నారు.

వాస్తవానికి, క్రొత్త నిబంధన గ్రంథములో, రెండవ సువార్తయైన మార్కు సువార్తను మార్కు వ్రాయుచుండగా క్రైస్తవులు ఎదుర్కొనే హింస ఆయన మనస్సులో ఉంది. ఆదిమ క్రైస్తవ సంఘము అనేక విధాలుగా శ్రమను అనుభవించింది. అయితే విశ్వాసులు తమ శ్రమల విశిష్టతను ఎలా అర్థము చేసుకోవాలి? యేసు మాదిరి వారి కష్టములను గూర్చి వారికి ఏమి బోధిస్తుంది? ఆదిమ క్రైస్తవుల విశ్వాసమును బలపరచు మరియు స్థిరముగా ఉండునట్లు వారిని ప్రోత్సహించు మార్గాల్లో యేసు జీవిత కథను చెప్పుచూ ఈ విధమైన ప్రశ్నలకు మార్కు స్పందించాడు.

సువార్తలు అను మన పాఠ్యక్రమములో ఇది మూడవ పాఠం మరియు దీనికి మనము “మార్కు సువార్త” అను పేరుపెట్టాము. ఈ పాఠంలో, యేసు జీవితమును గూర్చి మార్కు నమోదు చేసిన వాటిని మనము దగ్గరగా పరిశీలించుదము తద్వారా ఆయన బోధలను మన ఆధునిక జీవితాల్లో ప్రభావవంతముగా మనము అనువర్తించుకోవచ్చు.

మార్కు సువార్త యొక్క మన అధ్యయనము మూడు భాగములుగా విభాగించబడుతుంది. మొదట, మార్కు సువార్త యొక్క నేపథ్యమును చూద్దాము. రెండవది, దాని నిర్మాణము మరియు విషయ సూచికను అన్వేషించుదము. మరియు మూడవది, దానిలోని కొన్ని ముఖ్యమైన అంశములను చూద్దాము. మార్కు సువార్త యొక్క నేపథ్యముతో ఆరంభిచుదము.

## నేపథ్యము

రచయిత అయిన మార్కును, ఆయన వాస్తవిక శ్రోతలను, మరియు ఆయన వ్రాసిన సందర్భము లేదా పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటూ మార్కు సువార్త యొక్క నేపథ్యమును మనము అన్వేషించుదము. మార్కు సువార్త యొక్క రచయితను మొదటిగా చూద్దాము.

### గ్రంథకర్త

మార్కు సువార్త గ్రంథకర్తను గూర్చి రెండు భాగాల్లో చూద్దాము. మొదట, దాని గ్రంథకర్తను గూర్చిన సాంప్రదాయ అభిప్రాయమును చూద్దాము. మరియు రెండవది, గ్రంథకర్త యొక్క వ్యక్తిగత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చరిత్రను అన్వేషించుదాము. ఈ సువార్త యొక్క గ్రంథకర్తను గూర్చిన సాంప్రదాయ అభిప్రాయముతో ఆరంభించుదము.

## సాంప్రదాయ అభిప్రాయము

> మార్కు సువార్త యోహాను అను మారుపేరు గల మార్కు చేత వ్రాయబడింది అని చెప్పుటలో ఆదిమ సంఘ సాంప్రదాయము ఏకగ్రీవంగా ఉంది. మనము క్రొత్త నిబంధన గ్రంథమును చూచినప్పుడు, యోహాను అను మారుపేరుగల మార్కు బర్నబా యొక్క బంధువుగా వర్ణించబడ్డాడు. అపొస్తులుల కార్యములలోని మొదటి మిషనరీ యాత్రలో ఆయన పౌలు మరియు బర్నబాతో కలసి ప్రయాణము చేశాడు. ఆయన తల్లికి యెరూషలేములో నివాసము ఉన్నట్లుగా వివరించబడింది, దానిలో ఆదిమ శిష్యులు కూడుకొనేవారు మరియు పేతురు తాను వ్రాసిన ఒక పత్రికలో యోహాను అను మారుపేరుగల మార్కును ఆయన కుమారుడుగా చెప్పాడు. యోహాను అను మారుపేరుగల మార్కు రోములో పేతురును వెంబడించాడు మరియు ఆయన బోధను ఖచ్చితముగా వ్రాశాడని పపియస్ చెప్పాడు.
>
> డా. రాబర్ట్ ప్లమ్మర్

ఆదిమ క్రైస్తవ రచయితల్లో మార్కు రెండవ సువార్తను వ్రాశాడని చెప్పిన వ్యక్తి పపియస్. పపియస్ రెండవ శతాబ్దపు ఆరంభములో నివసించాడు మరియు సుమారు క్రీ.శ. 130లో చిన్న ఆసియాలో బిషప్ గా ఉండేవాడు.

సుమారు క్రీ.శ 325లో వ్రాసిన ప్రముఖ చరిత్రకారుడైన యుసేబియస్ నుండి పపియస్ అభిప్రాయము మనకు తెలుస్తుంది. ఆయన రచనయైన ఎక్లీసియాస్టికల్ హిస్టరీ, పుస్తకము 3, అధ్యాయము 39, భాగము 15లో, పపియస్ నుండి ఈ ఉదాహరణను యుసేబియస్ ఇచ్చాడు:

> మార్కు, పేతురు యొక్క అనువాదకుడుగా, క్రీస్తు చేసిన మరియు క్రీస్తును గూర్చి చెప్పబడిన కార్యములను గూర్చి జ్ఞాపకమున్నంత వరకు, క్రమముగా వ్రాయకపోయిననూ, ఖండితముగా వ్రాశాడు. ఎందుకంటే ఆయన ప్రభువును గూర్చి విననూలేదు ఆయనను వెంబడించనూ లేదు, కాని నేను చెప్పినట్లుగా, తరువాత, ఆయన తన పాఠకుల అవసరతలకు తగిన బోధనను పొందుకున్న పేతురును వెంబడించాడు.

పపియస్ ప్రకారం, మార్కు సువార్త అపొస్తులుడైన పేతురు బోధనపై ఎక్కువగా ఆధారపడియుంది. మార్కు యేసు యొక్క పరిచర్యకు ప్రత్యక్ష సాక్షిగా లేడుగాని పేతురు యేసు నుండి వినిన మరియు చూచిన సంగతులను ఆయన నమోదు చేశాడు.

> ప్రజలు కొంత మంచి సమాచారం కలిగియుండాలంటే మనకున్న ఆదిమ సంఘ సాంప్రదాయాలు సువార్తలు వ్రాయబడిన సమయానికి మరియు సువార్తల ప్రారంభ

> ప్రసరణ జరిగిన సమయానికి తగినంత దగ్గరగా ఉన్నాయని నేను భావిస్తున్నాను. దీనికి ఉత్తమమైన ఉదాహరణ ఏమనగా రెండవ శతాబ్దపు ఆరంభములో చిన్న ఆసియాలో హిరాపోలిస్ కు చెందిన పపియస్ నుండి మనకు తెలిసినదే. పపియస్ ఒక పెద్ద పుస్తకము వ్రాశాడు, విచారకరంగా, అది మనుగడలో లేదు, మరియు ఆయన వ్రాసిన దానిలో కొన్ని తునకలు మాత్రమే మిగిలాయి, అయితే వీటిలో సువార్తలపై కొన్ని వ్యాఖ్యలు ఉన్నాయి. మరియు ముఖ్యంగా, మార్కు పేతురు ప్రసంగముపై ఆధారపడి తన సువార్తను వ్రాశాడని పపియస్ మనకు చెప్పాడు. పపియస్ ప్రకారం ఆయన పేతురు యొక్క అనువాదికుడు, పేతురు యొక్క అరమాయిక్ భాషను గ్రీకు లేదా ల్యాటిన్ లోకి అనువదించాడని బహుశా దీని అర్థము. పేతురు ప్రసంగము యెడల ఆయనకున్న పరిజ్ఞానమును బట్టి సువార్తను రచించాడని పపియస్ మనకు చెప్పాడు. బహుశా ఇది సువార్తలను గూర్చి మనకున్న అత్యంత ఆదిమ ప్రామాణికమైన సాంప్రదాయము, మరియు నిజముగా, దీనిని ప్రశ్నించడానికి ఏ కారణము నాకు కనిపించుటలేదు.
>
> డా. రిచార్డ్ బక్హాం

మార్కు ఈ సువార్తను వ్రాశాడని ఆదిమ సంఘములోని ఇతర రచయితలు కూడా ధృవీకరించారు. ఉదాహరణకు, సుమారు క్రీ.శ. 170లో వ్రాయబడిన, రెండవ సువార్త యొక్క *యాంటి-మార్సియొనైట్ ప్రొలాగ్*, ప్రత్యక్షంగా మార్కే గ్రంథకర్తయని ఉద్ఘాటిస్తుంది. సుమారు క్రీ.శ. 177లో వ్రాసిన సంఘ పితరుడైన ఐరేనియస్, ఈ అభిప్రాయమును ధృవీకరించాడు. దీనికి అదనముగా, ఈ పుస్తకముకు శీర్షిక ఇచ్చు ఆదిమ గ్రీకు ప్రతులు దీనిని "మార్కు వ్రాసిన సువార్త" అని పిలుస్తాయి.

రెండవ సువార్తను మార్కు వ్రాశాడని ధృవీకరించు ఆధారము ఆదిమ సంఘములో విస్తృతంగా వ్యాపించింది. వాస్తవానికి, ఆయన రచనపై ఆదిమ సంఘము నుండి ఏ విధమైన ముఖ్య వివాదమును గూర్చిన రికార్డు మనకు లేదు. ఇటీవల శతాబ్దాల్లో కొంతమంది పండితులు ఈ సాంప్రదాయ అభిప్రాయమును తిరస్కరించుటకు ప్రయత్నించిననూ, మార్కు రచనకు ప్రాచీన సాక్ష్యమును వారు తిరస్కరించలేదు, లేదా మార్కు దాని రచయిత కాదని సూచించు దేనిని సువార్తలో సూచించలేకపోయారు. ఈ కారణములను బట్టి, ఈ సువార్తను మార్కే వ్రాశాడని ఆధునిక క్రైస్తవులు నమ్మకంగా ధృవీకరించవచ్చు.

ఈ సువార్తను మార్కే వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయమును మనము ధృవీకరించాము గనుక, ఆయన కథనము యెడల మరింత అవగాహన కలిగియుండునట్లు ఆయన వ్యక్తిగత చరిత్రను అన్వేషించుదము.

## వ్యక్తిగత చరిత్ర

అపొస్తలుల కార్యములు 12:12 ప్రకారం, మార్కు యెరూషలేములో నివసించు మరియ అను స్త్రీ యొక్క కుమారుడు. పేతురు చెరసాలలో ఉండగా ఆయన కొరకు ప్రార్థించుటకు యెరూషలేములోని

కొంతమంది క్రైస్తవులు కూడుకొనినది ఆమె గృహములోనే. కాబట్టి, పేతురు మరియు ఇతర అపొస్తలులతో మార్కు యొక్క అనుబంధం కనీసం ఇంత త్వరగా ఆరంభమయ్యింది.

కొలస్సీ 4:10లో పౌలు ప్రస్తావించినట్లుగా, మార్కు బర్నబా యొక్క బంధువు కూడా. పౌలు మరియు బర్నబా యొక్క మొదటి మిషనరీ యాత్రలో ఆయన వారికి సహాయం చేశాడు. అయితే అపొస్తలుల కార్యములు 13:13లో మనము చదివినట్లుగా, యాత్ర మధ్యలో మార్కు వారిని విడిచిపెట్టి, యెరూషలేముకు తిరిగివెళ్లిపోయాడు.

తత్ఫలితముగా, పౌలు తన రెండవ మిషనరీ యాత్రలో మార్కును తనతో కూడా తీసుకువెళ్లుటకు నిరాకరించాడు. అపొస్తలుల కార్యములు 15:36-41లో మనము చదివినట్లుగా, ఈ విషయమును బట్టి పౌలు మరియ బర్నబా విడిపోయారు. కాబట్టి, బర్నబా మార్కును వెంటబెట్టుకొని కుప్రలో పరిచర్య చేయుటకు వెళ్లాడు, అయితే పౌలు తన ప్రయాణ సహచరునిగా బర్నబా స్థానములో సీలను ఏర్పరచుకున్నాడు.

అయినప్పటికీ, కొలస్సయులకు 4:10 ప్రకారం, తరువాత మార్కు పౌలు నమ్మకమును తిరిగి పొందుకున్నాడు, మరియు పౌలు నిర్బంధములో ఉన్న ఒక సమయములో ఆయనతో కూడా ఉన్నాడు.

తరువాత, రోములో పరిచర్య చేయుచుండగా మార్కు పేతురుకు సహాయము చేశాడు. వాస్తవానికి, పేతురుతో ఆయనకున్న సన్నిహిత సంబంధమును బట్టి 1 పేతురు 5:13లో పేతురు ఆప్యాయతతో మార్కును "నా కుమారుడు" అని పిలచాడు. బహుశా ఈ సమయములోనే మార్కు సువార్తలో నమోదు చేయబడిన యేసు భూలోక పరిచర్యను గూర్చిన వివరణలను పేతురు మార్కుకు బోధించియుంటాడు.

> మార్కు లేదా తన పూర్తి పేరైన యోహాను అను మారుపేరు గల మార్కు, బైబిలులో ఒక మనోహరమైన పాత్ర. కొన్ని ఉదాహరణల్లో మాత్రమే సంకుచితముగా ఆయన చూపించబడ్డాడు. ఆయన తల్లి మరియగా పేర్కొనబడింది. ఆయన తల్లి యెరూషలేములో గృహము కలిగియుందని, మనకు తెలుసు, ఎందుకంటే కొన్నిసార్లు సంఘము ఆ గృహములో కూడుకొనేది. ఆయన అపొస్తలుడైన పౌలు పరిచర్యలో సహచరుడుగానున్న బర్నబా యొక్క బంధువు. పౌలు మరియు బర్నబా యొక్క మొదటి మిషనరీ యాత్రలో ఆయన వారితో కూడా పయనించాడు. ఆయన పేతురుతో సన్నిహిత సంబంధము గలవాడని సంఘ చరిత్ర కూడా మనకు తెలియజేస్తుంది. వాస్తవానికి, సంఘ చరిత్ర యేమని చెప్పుందంటే మార్కు, నిజానికి ఆయన సువార్త, ఒక విధముగా, పేతురు యొక్క స్మరణములు. కాబట్టి కొంతమంది ఇలా చెప్తారు, "సరే, ఈ మార్కు ఎవరు? ఇతడు అపొస్తలుడు కాదు." ఈయన అపొస్తలుడు కాదు అనే విషయం వాస్తవం, కాని ఆయన సాధకములను చూడండి; చాలా అద్భుతమైన సాధకములు. బహుశా ఆ సమయములో ఒక యువకునిగా దాదాపు ఖచ్చితముగా యేసును చూచాడు మరియు ఎరిగాడు. కాబట్టి ఆయన యేసుకు ప్రత్యక్ష-సాక్షిగా ఉన్నాడు, దాదాపు ఖచ్చితముగా పునరుత్థానముకు ప్రత్యక్ష-సాక్షిగా ఉన్నాడు. ఆయన గురువులు ఎవరు? ఆయన యొక్క ఇద్దరు ప్రధాన గురువులు ఎవరనగా అన్యులకు అపొస్తలుడైన పౌలు,

**మరియు నిజముగా పండ్రెండుగురు అపొస్తలులకు ప్రతినిధిగా ఉన్న పేతురు. కాబట్టి, యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్రాయుటకు అర్హుడా? ఖచ్చితంగా అర్హుడే.**

డా. మార్క్ స్ట్రాస్

ఈ సువార్త రచయిత మార్కు అని ఇప్పటివరకు మనము చూశాము గనుక, మార్కు యొక్క వాస్తవిక శ్రోతల గుర్తుంపును ఇప్పుడు పరిశోధించుదము.

## వాస్తవిక శ్రోతలు

ఆదిమ సంఘ సాక్ష్యము మరియు మార్కు సువార్తలోని అనేక వివరాలు ఇటలీలో, ప్రత్యేకముగా రోము పట్టణములో ఉన్న సంఘాలను, మార్కు యొక్క వాస్తవిక శ్రోతలుగా సూచిస్తున్నాయి.

ఆదిమ సంఘ సాక్ష్యమును మరియు మార్కు సువార్తలోని కొన్ని వివరాలను పరిగణిస్తూ ఇటలీ మరియు రోములో ఉన్న సంఘాలకు మార్కు వ్రాశాడను ఆలోచనను పరిశీలించుదము. ఆదిమ సంఘ సాక్ష్యమును మొదటిగా చూద్దాము.

### ఆదిమ సంఘ సాక్ష్యము

మనము ముందు ప్రస్తావించిన మూడు ఆదిమ సాక్ష్యములు — పపియస్ (సుమారు క్రీ.శ. 130లో వ్రాశాడు), యాంటి-మార్సియోనైట్ ప్రొలాగ్ (సుమారు క్రీ.శ. 170లో వ్రాయబడింది), మరియు ఐరేనియస్ (సుమారు క్రీ.శ. 177లో వ్రాశాడు) — అన్నియు మార్కు తన సువార్తను ఇటలీలో వ్రాశాడని నివేదించాయి, మరియు కొన్ని ప్రత్యేకముగా రోము పట్టణమును గుర్తించాయి. అంతేకాక, మార్కు తన సువార్తను వేరే పట్టణములోని ఏ సంఘముకైనా పంపినట్లు ఎవరూ సూచించలేదు. మార్కు తాను నివసించిన ప్రదేశములోని స్థానిక సంఘాలకు వ్రాసినట్లు ఇది సూచిస్తుంది. మరియు ఈ ముగింపు 1 పేతురు 5:13 ద్వారా బలపరచబడుతుంది, పేతురుతో కూడా పరిచర్య చేసిన కాలములో మార్కు రోములో ఉన్నట్లు ఇది సూచిస్తుంది.

నిజానికి, ఇతర సువార్తలవలెనే, ప్రతి యుగములోని సంఘాలన్నిటిలోను మార్కు సువార్త ఉపయోగించబడాలని దేవుడు ఉద్దేశించినట్లు చరిత్ర రుజువుపరుస్తుంది. కాని ఆయన కాలములోని ఇటలీ, ప్రత్యేకముగా రోము క్రైస్తవులకు జరిగిన దానిని బట్టి ఆందోళన చెందుతూ ఆయన వ్రాశాడను విషయాన్ని మనము అర్థము చేసుకొన్నప్పుడు మార్కు సువార్తను ఆయన ఉద్దేశించిన విధముగా అనువదించడానికి మనము సిద్ధపడతాము.

ఆదిమ సంఘ సాక్ష్యముతో పాటుగా, ఆయన ఇటలీ, మరియు ప్రత్యేకముగా రోములోని సంఘాలకు వ్రాశాడని మార్కు సువార్తలోని అనేక వివరాలు కూడా సూచిస్తున్నాయి. ఆయన ఇటలీ మరియు రోము సంఘాలకు వ్రాశాడను అభిప్రాయమును ఆమోదించు మార్కు సువార్తలోని నాలుగు వివరాలను మనము ప్రస్తావించుదము.

## సువార్త యొక్క వివరాలు

మొదట, అనేక సందర్భాల్లో, మార్కు తన శ్రోతలకు పాలస్తీనా ఆచారాలను వివరించాడు. ఉదాహరణకు, మార్కు 7:3-4లో చేతులు కడుగుకొను పరిసయ్యుల ఆచారమును గూర్చి మార్కు వివరించాడు. పాలస్తీనా వెలుపల నివసించు అన్యులు చాలామంది మార్కు యొక్క శ్రోతలలో గణనీయమైన సంఖ్యలో ఉన్నారని ఈ విధమైన వివరాలు సూచిస్తాయి.

ఇటలీ మరియు రోము శ్రోతలను సూచించు రెండవ వివరణ ఏమనగా మార్కు అరమాయిక్ వ్యక్తీకరణలను వివరించాడు. ఉదాహరణకు, మార్కు 3:17లో యాకోబు మరియు యోహానులకు ఇవ్వబడిన పేర్లను గూర్చిన వివరణను వినండి:

> జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను (వీరిద్దరికి ఆయన బోయ నేర్గెసను పేరుపెట్టెను; బోయనేర్గెసు అనగా ఉరిమెడు వారని అర్థము) (మార్కు 3:17).

5:41, 7:34, మరియు 15:22, 34లో మార్కు ఈ విధమైన వివరణలనే ఇచ్చాడు. అరమాయిక్ మాట్లాడే పాలస్తీనా వాసులకు ఈ వివరణలు అక్కరలేదు, మరియు పాలస్తీనా వెలుపల నివసించే అనేకమంది యూదులకు తమ సమాజమందిరాల ద్వారా అరమాయిక్ మరియు హెబ్రీ భాషా పరిజ్ఞానం ఉంది. కాబట్టి, మార్కు పాలస్తీనా వెలుపల ఉన్న అన్యులకు వ్రాశాడని ఈ వివరాలు సూచిస్తున్నాయి.

ఇటలీ మరియు రోము శ్రోతలను మరింత స్పష్టముగా సూచించు మూడవ వివరణ ఏమనగా ఏ ఇతర సువార్త రచయిత కంటే కూడా మార్కు ల్యాటిన్ పదాలను ఎక్కువ ఉపయోగించాడు, మరియు ఆయన శ్రోతల్లో గణనీయమైన ప్రజలకు ల్యాటిన్ అర్థమౌతుందని ఇది సూచిస్తుంది.

మొదటి శతాబ్దములో, మధ్యధరా ప్రపంచములో ల్యాటిన్ భాషను ఎక్కువగా మాట్లాడేవారు కాదు. అది ప్రధమంగా రోమా సామ్రాజ్యమునకు స్వదేశమైన ఇటలీకి మాత్రమే పరిమితము చేయబడింది. కాబట్టి, కనీసం 15 సార్లు మార్కు ల్యాటిన్ పదాలను ఉపయోగించాడనడం ప్రాముఖ్యం. ఉదాహరణకు, మార్కు 12:42లో, రెండు కాసులను సూచిస్తూ ఆయన లెప్టా అను ల్యాటిన్ పదము ఉపయోగించాడు. ఆయన గ్రీకు అక్షరాల్లో పదమును పలికినను, ఆ పదము వాస్తవానికి ల్యాటిన్ పదము మరియు ల్యాటిన్ భాష మాట్లాడలేనివారికి అర్థముకానిది.

మార్కు ఇటలీ మరియు ప్రత్యేకముగా రోము సంఘాలకు వ్రాశాడను నిర్ధారించు నాలుగవ వివరణ ఏమనగా మార్కు రూఫు అను పేరుగల వ్యక్తిని గూర్చి ప్రస్తావించాడు.

మార్కు 15:21లో, యేసు యొక్క సిలువను గొల్గొతాకు మోసిన వ్యక్తి అలెక్సంద్రునకును మరియు రూఫునకును తండ్రి — మార్కు సువార్తలో ఏ పాత్రను పోషించని ఇద్దరు వ్యక్తులు. అయితే మార్కు వారిని ఎందుకు ప్రస్తావించాడు? ఉత్తమమైన ఒక వివరణ ఏమనగా వారు మార్కు శ్రోతలకు తెలుసు, లేదా, వారిలో ఉన్నవారు కావచ్చు. మరియు వాస్తవానికి, రోమా 16:13లో రూఫు అని పేర్కొనబడిన వ్యక్తి రోమా సంఘ సభ్యుడుగా ప్రస్తావించబడ్డాడు. మార్కు ప్రస్తావించిన రూఫు ఇతడేయని ఊహిస్తే, మార్కు రోములో ఉన్న సంఘానికి వ్రాశాడని భావించవచ్చు.

మార్కు సువార్త వ్రాయబడింది రోములోనే అని ఈ వివరాలలో ఏదియు వ్యక్తిగతంగా రుజువుపరచదు. కాని వాటి యొక్క సంచిత ప్రభావం ఆదిమ సంఘము యొక్క బలమైన సాక్ష్యమును

ధృవీకరిస్తుంది. మరియు ఈ పాఠములో తరువాత మనము చూడబోతున్నట్లుగా, రోమా శ్రోతలను దృష్టిలో ఉంచుకొని సువార్తను చదువుట, మార్కు యొక్క ప్రత్యేక అవధారణలను కొన్నింటిని తీసుకొని, మరియు వాటిని ఆధునిక సంఘములో మన జీవితాలకు అనువర్తించుకోడానికి మనకు సహాయపడుతుంది.

ఈ సువార్త రచయిత మరియు వాస్తవిక శ్రోతలను దృష్టిలో ఉంచుకొని, మార్కు సువార్త నేపథ్యము యొక్క మూడవ కోణమును పరిశీలించుటకు మనము సిద్ధముగా ఉన్నాము: రచన యొక్క సందర్భము లేదా పరిస్థితులను.

## సందర్భము

మార్కు సువార్త సందర్భము యొక్క రెండు కోణాలను మనము విశదీకరించుదము. మొదట, మార్కు వ్రాసిన కాలమును పరిగణించుదము. మరియు రెండవది, మార్కు వ్రాసిన ఉద్దేశమును అన్వేషించుదము. మార్కు సువార్త కాలముతో ఆరంభించుదము.

### కాలము

మార్కు సువార్త కూర్పు చేయబడిన కాలమును గూర్చి సంపూర్ణ ఖచ్చితత్వమును నిశ్చయించలేము. కాని మొత్తములో, మొదటి శతాబ్దపు 60ల మధ్య నుండి ముగింపులో వ్రాయబడిందని ఆధారాలు చెప్తున్నాయి.

ఐరేనియస్ మరియు మార్కు సువార్తకు యాంటి-మార్సియోనైట్ ప్రొలాగ్ అను ప్రాచీన సాక్ష్యాలు పేతురు మరణము తరువాత మార్కు తన సువార్తను వ్రాశాడని చెబుతాయి. రోమా చక్రవర్తియైన నీరో సంఘమును హింసించినప్పుడు, తదుపరి రోము క్రీ.శ. 64లో కాల్చివేయబడినప్పుడు, పేతురు రోములో హతమార్చబడి యుండవచ్చును. బహుశా పేతురు సజీవముగా ఉన్నప్పుడే మార్కు తన పనిని ఆరంభించాడు అని పపియస్ సూచించాడు, కాని మార్కు తన సువార్తను ముగించక మునుపే పేతురు మరణించియుంటాడు అనే విషయమును మాత్రం అతడు తిరస్కరించలేదు. కాబట్టి, మార్కు తన సువార్తను పూర్తి చేసిన ఆరంభ కాలము సుమారు క్రీ.శ. 64లో పేతురు మరణించినప్పుడు కావచ్చు.

మార్కు వ్రాసిన చివరి కాలము నిశ్చయించుటకు కూడా కష్టమౌతుంది. మునుపటి పాఠంలో మనము చూచినట్లుగా, మార్కు సువార్త మొదట వ్రాయబడినది, తదుపరి మత్తయి మరియు లూకా తమ సొంత సువార్తలను వ్రాసినప్పుడు మార్కును ఉపయోగించారని చాలామంది పండితులు విశ్వసించారు. క్రీ.శ. 70లో జరిగిన యెరూషలేము మరియు దేవాలయముల నాశనము గూర్చి ఈ మూడు సువార్తలు నమోదు చేయలేదు గనుక, మత్తయి, మార్కు మరియు లూకా ఆ సమయానికి ముందుగానే వ్రాయబడినవని చాలామంది పండితులు చెప్పారు. మత్తయి మరియు లూకా తమ సొంత రచనలను ముగించక మునుపే మార్కు సువార్తను పొందుకొని ఉపయోగించినట్లైతే, మార్కు క్రీ.శ. 70 కంటే ముందుగానే — ఖచ్చితముగా క్రీ.శ. 69లోగా, మరియు క్రీ.శ. 67 ప్రారంభములోనే వ్రాయబడింది అని చెప్పడం మంచిగా ఉంటుంది. మత్తయి మరియు లూకా తమ సొంత సువార్తలు వ్రాయక మునుపే మార్కు సువార్తతో పరిచయమవ్వడానికి ఇది మరింత సమయమును అందిస్తుంది.

మార్కు సువార్త వ్రాయబడిన కాలమును మనస్సులో ఉంచుకొని, ఆయన వ్రాయుటకు గల ఉద్దేశమును చూద్దాము.

## ఉద్దేశము

ఒక విధముగా, మార్కు మరియు ఇతర సువార్తలన్నియు ఒక సాధారణ ఉద్దేశమును పంచుకున్నాయి: యేసు జీవితము మరియు బోధల యొక్క నిజమైన చారిత్రికతను కాపాడుట. క్రీ.శ. 50 నుండి చాలామంది అపొస్తలులు మరియు యేసు జీవితము, మరణము, పునరుత్థానమును గూర్చిన ప్రత్యక్ష సాక్ష్యములు అంతరించిపోతున్నాయి. కాబట్టి, వారి ప్రత్యక్ష సాక్ష్యమును మరియు సాక్ష్యమును కాపాడుటకు మరింత అవసరత ఏర్పడింది. యుసేబియస్ మరియు ఇతర ఆదిమ సంఘ రచయితలు ప్రస్తావించినట్లుగా, మార్కు ఉద్దేశములో ఒక భాగమేదనగా యేసు పరిచర్యను గూర్చి పేతురు నమోదు చేసిన వాటిని భద్రము చేయుట.

కాని మార్కు ఉద్దేశము ఈ రికార్డును భద్రము చేయుట మాత్రమే కాదు. ప్రతి సువార్త రచయిత వలెనే, ఆయన పాఠకులు కేవలము యేసును గూర్చి నేర్చుకుంటే సరిపోతుందని మార్కు భావించలేదు. వారు యేసు జీవతము నుండి కొన్ని పాఠములను తీసుకొని వారి జీవితాలకు అనువర్తించుకోవాలని కూడా భావించాడు. అయితే వారి జీవితాలు ఎలా ఉన్నాయి?

> క్రీ.శ. 60లో రోములోని క్రైస్తవులకు నిజముగా కఠినమైన సమయం వచ్చింది. ఆ సమయము వరకు, రోము చట్టములో, నీవు యూదుడవైతే నీవు గుర్తింపుపొందిన మతములో భాగమని నీవు జ్ఞాపకం చేసుకోవాలి; ఇది రెలిజియో లిసిట, అనుమతించబడిన మతముగా పిలువబడిందని నీవు జ్ఞాపకం చేసుకోవాలి. యూదు క్రైస్తవులకు హింస అనేది పెద్దగా లేదు ఎందుకంటే, “వారు యూదా మతములో భాగస్తులు” అని రోమీయులు తలంచారు. “ఓహ్, ఈ క్రొత్త మతములో అన్యులు, యూదులు-కానివారు కూడా ఉన్నారు గనుక ఇది యూదా మతముకు భిన్నమైనది” అని రోమా అధికారులు అర్థం చేసుకోవడం ఆరంభించినప్పుడు ఏమి జరిగింది? ఆకస్మాత్తుగా ఇది సురక్షితమైన లేదా అనుమతించబడిన మతముగా లేదు, మరియు దాని గూర్చి రోమా అధికారులు మరింత బిగబట్టారు. ఇప్పుడు, ఖచ్చితముగా అదే జరగడం ఆరంభించింది, లేదా క్రీ.శ. 60ల ఆరంభములో, రోములో ఇది గుర్తించబడింది. 59వ సంవత్సరములో, నీరో కొంచెం పిచ్చివాడైపోతాడు, మరియు మొదటి ఐదు సంవత్సరాల్లో ఆయన పాలన కొంత మంచిగానే జరిగింది, కాని అది మొదలుకొని 68లో అతడు చనిపోయేవరకు కూడా, అతడు మరింత అనూహ్యమైనవాడిగా మారాడు. తదుపరి సుమారు క్రీ.శ. 60లో పౌలు రోములో ప్రవేశించడం, మరియు ఆయన క్రీస్తు కొరకు చనిపోవుటకు ఇష్టపడడం మరియు నూతనమైన మతము అందరి కొరకు, చక్రవర్తియైన నీరోకు కూడా అని చూపించుటకు సిద్ధపడడం మనకు కనిపిస్తాయి. మరియు నీరో దీనిని ఎదుర్కొనినప్పుడు, నేను ఇష్టపడని మతము ఇక్కడ ఉంది, అని ఆయన గ్రహించుట మొదలుపెట్టియుండవచ్చు. నేను నాయకునిగా ఉండవలసియున్నది,

> కాని ఇక్కడ ఈ క్రైస్తవులు “యేసు ప్రభువు” అని ప్రకటిస్తున్నారు. కాబట్టి, క్రీ.శ. 64, జూలై 18వ తారీఖున రోములో గొప్ప మంటలు రేగినప్పుడు, నీరో నిందించబడతాడు; అటు తరువాత అతడు క్రైస్తవులుగా పిలువబడే ఈ నూతన గుంపు, ఈ నూతన తెగపై ఆ నిందను మోపాడు; మరియు ఆ తరువాత జరిగిన సంగతులు చాలా విషాదకరమైనవి.
>
> డా. పీటర్ వాల్కర్

బహుశా మార్కు వ్రాస్తున్న కాలములో, రోమా చక్రవర్తియైన నీరో ఆధీనములో రోములోని సంఘము హింసించబడుతుంది. క్రీ.శ. 54 నుండి 68 వరకు నీరో పాలించాడు. క్రీ.శ. 64లో రోమును అగ్నిపాలు చేసినందుకు క్రైస్తవులను నిందించి, వారిని చిత్రహింసలు పాలు చేసిన భయకరమైన వ్యక్తి నీరో.

> నీరో పాలనలో, రోము సంఘమును చిత్రహింసలు పెట్టింది. ఆరంభములో, రోము ప్రజాప్రభుత్వముగా ఏర్పడింది. తరువాత, జూలియస్ సీజర్ హతమార్చబడిన తరువాత, అగస్టస్ ఆయన సైనిక దళమును నడిపించాడు, మరియు రోము నగరాన్ని స్వాధీనపరచుకొని సెనేట్ ను రద్దు చేశాడు. కాబట్టి, రోమా ప్రజాప్రభుత్వం రోమా సామ్రాజ్యంగా మారింది మరియు అగస్టస్ దాని మొదటి చక్రవర్తి అయ్యాడు. రోమా క్రూరత్వ చరిత్రలో ఇది ఆరంభమును సూచిస్తుంది. వాస్తవానికి, క్రైస్తవులను హింసించుటలో నీరో అధ్యాన్నం కాదు. ఇతర చక్రవర్తులు క్రైస్తవ్యమును మరింత తీవ్రంగా దెబ్బకొట్టారు, మరియు చారిత్రిక ఆధారాల ప్రకారంగా చాలామంది క్రైస్తవులు సిలువకు కొట్టబడి లేదా దహించబడి చంపబడ్డారు. తమ మరణము ద్వారా దేవుని కనికరము మరియు నీతికి సాక్షులుగా ఆదిమ సంఘములో హతమార్చబడినవారు చాలామంది ఉన్నారు.
>
> డా. స్టీఫెన్ చాన్

ఈ కాలములో రోములో మరియు రోము సమీపములో ఉన్న క్రైస్తవుల జీవితాలు అనేక విధాలుగా కష్టతరంగా మారాయి. మరియు మనము చూడబోతున్నట్లుగా, వారి పరిస్థితులకు అనుగుణంగా మార్కు తన సువార్తను వ్రాశాడు. మార్కు వ్రాయుటకుగల ఉద్దేశమును వివరించుటకు అనేక మార్గాలు ఉన్నాయి, రోములో హింసించబడిన క్రైస్తవులను బలపరచుటకు మార్కు తన సువార్తను వ్రాశాడను ఆలోచనను ఈ పాఠంలో మనము ఉద్ఘాటించుదము.

రోమా క్రైస్తవులు క్రీస్తు కొరకు శ్రమనొందుచుండగా వారు ఎదుర్కొనిన కష్టాలను మరియు శోధనలను మార్కు సువార్త స్పష్టపరుస్తుంది, యేసు కూడా వాటిని ఎదుర్కొన్నాడని వారు నిశ్చయత కలిగియుండవచ్చు. ఆయన రోమీయుల కోర్టులో అన్యాయముగా ఖండించబడ్డాడు. రోమా సైనికుల చేత కొట్టబడ్డాడు. మరియు రోమీయుల సిలువపై సిలువ వేయబడ్డాడు. అయితే ఆయన శ్రమలద్వారా, యేసు జయము పొందాడు. వారు యేసును నమ్మకముగా వెంబడించినట్లైతే, వారు కూడా

విజయవంతులగుదురని తన శ్రోతలకు నిశ్చయత కలుగజేయాలని మార్కు ఆశించాడు. అవును, వారు శ్రమననుభవిస్తారు. యేసుకు జరిగినట్లే, వారి శ్రమ వారి మహిమ మార్గముగా ఉంటుంది.

మార్కు సువార్త యొక్క నేపథ్యమును మనము చూచాము గనుక ఇప్పుడు దాని ఆకృతి మరియు విషయ సూచికను చూద్దాము.

## ఆకృతి మరియు విషయ సూచిక

విస్తృత స్థాయిలో, మార్కు సువార్త ఐదు ప్రధాన భాగాలుగా విభాగించబడింది. మొదట, 1:1-13లో యేసును మెస్సీయగా ప్రకటిస్తూ మార్కు తన సువార్తను ఆరంభించాడు. రెండవది, 1:14-8:26లో మెస్సీయ శక్తిని వివరిస్తూ కథనము యొక్క విస్తృత భాగము ఉంది. మూడవది, 8:27-30లో మెస్సీయను గూర్చిన అపొస్తలుల ధృవీకరణను ప్రస్తుతించు కీలకమైన, ఒక చిన్న కేంద్ర బిందువు ఉంది. నాలుగవది, కథనములోని మరొక విస్తృతమైన భాగము 8:31-15:47లో శ్రమనొందుచున్న మెస్సీయను గూర్చి చర్చిస్తుంది. మరియు ఐదవది, 16:1-8లో మెస్సీయ విజయమును నమోదు చేయు చిన్న ముగింపు ఉంది. మార్కు సువార్తలోని ఈ ప్రతి భాగమును కొంత లోతుగా చూద్దాము, మెస్సీయను గూర్చిన ప్రకటనతో ఆరంభించుదము.

### మెస్సీయను గూర్చిన ప్రకటన

మార్కు 1:1లో సువార్త ఏ విధముగా ఆరంభమౌతుందో వినండి:

> దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సువార్త ప్రారంభము (మార్కు 1:1).

మార్కు యేసును "క్రీస్తు"గా సూచించినప్పుడు, మెస్సీయ అను హెబ్రీ పదము యొక్క గ్రీకు అనువాదమును అతడు ఉపయోగించాడు. అదే విధముగా, దేవుని కుమారుడు అను పదము యేసు దేవుని యొక్క మెస్సీయ అనుటకు మరొక సూచనగా ఉంది.

పాత నిబంధన మరియు సమకాలీన యూదు వేదాంతములో, ఇశ్రాయేలు రాజ సింహాసనమును పునరుద్ధరించు మరియు దేశమును భూమిపై దేవుని రాజ్యముగా మార్చు మెస్సీయ రాజైన దావీదు వంశస్థుడై యుండవలసియుండెను.

ఈ ప్రారంభ ప్రకటన తరువాత మార్కు 1:2-11లో బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా యేసు యొక్క బాప్తిస్మమును గూర్చిన క్లుప్త కథనము ఉంది. యేసు బాప్తిస్మము ముగింపులో, పరిశుద్ధాత్ముడు యేసు మీదికి దిగెను, మరియు యేసు ఆయన ప్రియ కుమారుడు అను తండ్రియైన దేవుని స్వరము ఆకాశము నుండి వినబడింది. ఈ విధముగా, సుదీర్ఘ-కాలముగా వేచి చూస్తున్న మెస్సీయ యేసు అని ఆత్మ మరియు తండ్రి ధృవీకరించారు.

> రానున్న మెస్సీయను గూర్చి యేసు కాలములోని యూదులు ఏమి భావించారో ఆలోచించడం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. మరియు వాస్తవముగా, అక్కడ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అనేకమైన వివిధ నమ్మకాలు ఉన్నాయి. ఇద్దరు మెస్సీయల రాకను కొందరు నమ్మినట్లు డెడ్ సి స్క్రోల్స్ చూపిస్తున్నాయి, యాజక మెస్సీయ మరియు రాజరిక మెస్సీయ. అయితే ప్రధాన నమ్మకం ఏమనగా మెస్సీయ దావీదు కుమారుడై ఉండాలి మరియు ఆయన రోమీయులను పారద్రోలి రాజకీయ శాంతిని తెచ్చేవానిగా ఉండాలి. ఇశ్రాయేలు ధర్మశాస్త్రమును గైకొనినట్లైతే రాజ్యము వస్తుందని మతపరమైన స్థాపన నమ్మినదని నా ఆలోచన. ఆ విషయములో వారు యేసును ఒక అవరోధముగా చూచారు, ఎందుకంటే కనీసం వారి దృష్టిలో, యేసు ధర్మశాస్త్రమును గైకొనినవానిగా అగుపడక, అతిక్రమించిన వానిగా అగుపడ్డాడు. కాబట్టి వారు ఆలోచించిన రాజరిక యంత్రాంగము ఆయన యొద్ద లేదు, మరియు ధర్మశాస్త్ర పరముగా, వారు అనుకున్నది ఆయన చేయలేదు, గనుక వారు ఆయనను అసహ్యించుకున్నారని నా భావన. వాస్తవానికి, చివరికి, యేసును ద్వితీయోపదేశకాండము 13 ప్రకారంగా చూశారు, సూచనలు మరియు అద్భుతకార్యములు, ఆశ్చర్యక్రియలు చేసిన వ్యక్తే, కాని నిజానికి ఒక అబద్ధ ప్రవక్త గనుక ఆయన చంపబడాలి అని తలంచారు.
>
> డా. థామస్ శ్రెయినర్

అయితే చాలామంది ఆశించిన మెస్సీయగా యేసు లేడు. సాధారణంగా, మెస్సీయ ఇశ్రాయేలులోకి ప్రవేశించి ప్రభుత్వాన్ని చేజిక్కించుకుంటాడు అని మొదటి శతాబ్దపు యూదులు తలంచారు. కాని మార్కు 1:12-13లో, యేసు బాప్తిస్మము వెంటనే, సాతాను చేత శోధించబడవలెనని పరిశుద్ధాత్ముడు ఆయనను అరణ్యములోకి పంపెను అని మనము నేర్చుకుంటాము. చివరకు ఆయన జయం పొందుతాడు. అయితే దేవుని ప్రణాళిక ప్రకారం, విజయముకైన ఆయన మార్గము, శ్రమలతో కూడిన సుదీర్ఘ మార్గమును అనుసరిస్తుంది.

యేసు మెస్సీయ అను ప్రకటన తరువాత, మార్కు 1:14-8:26లో మార్కు మెస్సీయ యొక్క శక్తిని గూర్చి వివరించాడు.

## మెస్సీయ యొక్క శక్తి

మార్కు కథనములోని ఈ భాగములో, యేసు ఒక మెస్సీయగా ఆయన శక్తిని మరియు అధికారమును ప్రదర్శించుట ఆరంభించాడు. ఈ పరిచర్యను చూచుటకు మరియు దీని ద్వారా లబ్ధిపొందుటకు అనేక జనసమూహాలు సమకూడాయి, కాని యేసు యొక్క శక్తి ఆయనను క్రీస్తుగా రుజువుచేస్తున్నదని వారు గుర్తించలేదు. వాస్తవానికి, ఈ భాగమంతటిలో ఎవరు కూడా యేసును క్రీస్తుగా సూచించలేదు. యేసు కూడా తన గుర్తింపును గూర్చి మౌనముగా ఉన్నాడు, మరియు మౌనముగా ఉండుమని ఇతరులను కూడా ప్రోత్సహించాడు.

వాస్తవానికి, మార్కు యొక్క రోమా శ్రోతల్లో మొదటి పాఠకులు క్రైస్తవులు, కాబట్టి యేసే మెస్సీయ అని వారికి అప్పటికే తెలుసు. అయితే కథనము యొక్క ఈ భాగములో మార్కు యొక్క పద్ధతి, ఈ

అధికారముగల వ్యక్తి ఎవరు మరియు ఏమి చేయుటకు వచ్చాడు అని ఆశ్చర్యపడుచున్న యేసు చుట్టూనున్న సమూహముల యొక్క ఉద్రిక్తతను చూడడానికి వారిని అనుమతించింది.

దురదృష్టవశాత్తూ, చాలామంది విమర్శనాత్మక పండితులు యేసు యొక్క మౌనమును యేసు తన భూలోక పరిచర్య కాలములో తన మెస్సీయ పాత్రను గూర్చి ఆత్మ-చేతనగా లేడు అని సూచించడానికి ఉపయోగించారు. అయితే ఆయన బాప్తిస్మము సమయములో మెస్సీయగా యేసు పాత్రను గూర్చి దేవుడే స్వయంగా ప్రకటించినట్లు, మార్కు 1:11లో మనము చూచాము. ఈ వెలుగులో, యేసు యొక్క మౌనమును యుక్తిగా అర్థం చేసుకోవడం ఉత్తమం. నెరవేర్చడానికి యేసు ఒక ప్రత్యేకమైన లక్ష్యమును కలిగియున్నాడు, మరియు ప్రజలు ఆయన యొద్ద ఎంత ఎక్కువగా గుమ్మిగూడితే, అంత ఎక్కువగా ఆయన లక్ష్యమునకు ఆటంకం కలుగుతుందని ఆయన ఎరిగియుండెను.

మెస్సీయ శక్తిని గూర్చి వివరించే మార్కు కథనమును నాలుగు భాగాలుగా విభాగించవచ్చు. మొదట, కథనమంతటికి ఒక వేదికను సిద్ధపరచు ఉపోద్ఘాతమును మార్కు ఇచ్చాడు. రెండవది, కపెర్నహూము సమీపమున యేసు యొక్క స్థానిక పరిచర్యను ఆయన ఉద్ఘాటించాడు. మూడవది, యేసు యొక్క పరిచర్య గలిలయయందంతట వ్యాపించినదని ఆయన వివరించాడు. మరియు నాలుగవది, యేసు తుదకు గలిలయ ఆవలకు వెళ్లాడని, ఎక్కువగా అన్యులున్న ప్రదేశాల్లోకి కూడా వెళ్ళాడని ఆయన నమోదుచేశాడు. ఈ ప్రతి భాగమును మరింత దగ్గరగా పరిశీలన చేద్దాము, మార్కు 1:14-15లో ఉపోద్ఘాతముతో ప్రారంభించుదాము.

## ఉపోద్ఘాతము

మార్కు 1:15లో యేసు యొక్క ప్రసంగమును మార్కు సంగ్రహించిన విధమును చూడండి.

> "కాలము సంపూర్ణమైయున్నది," "దేవునిరాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని [యేసు] చెప్పెను!" (మార్కు 1:15)

గలిలయలో యేసు యొక్క ముఖ్యమైన ఉద్దేశము ఏమనగా దేవుని రాజ్యము సమీపించియున్నది, మరియు మారుమనస్సు పొంది నమ్మినవారికి దాని ఆశీర్వాదాలు దక్కుతాయి అను సువార్తను లేదా సువర్తమానమును ప్రకటించుట అని మార్కు సూచించాడు.

మెస్సీయ శక్తిని గూర్చిన తన నివేదికయంతటిలో, గలిలయలో మరియు ఆ పరిసర ప్రాంతాల్లో, కపెర్నహూముతో ఆరంభించి అక్కడ, నుండి విస్తరించబడిన యేసు యొక్క పరిచర్యను మార్కు ఉద్ఘాటించాడు. ఇతర సువార్తలతో మార్కు కథనమును పోల్చిచూస్తే, యేసు ఇతర ప్రదేశాల్లో చేసిన పరిచర్యను మార్కు విడిచిపెట్టినట్లు కనిపిస్తుంది. యేసు ప్రయాణములను గూర్చి వివరములను అందించుటకంటే, గలిలయ ప్రాంతములో యేసు యొక్క పరిచర్యను మరియు వ్యూహమును నమోదు చేయడమే మార్కు యొక్క లక్ష్యము అని ఈ స్థాలిత్యములు సూచిస్తున్నాయి.

ఉపోద్ఘాతము తరువాత, మార్కు 1:16-3:6లో గలిలయ ప్రాంతములో కపెర్నహూము సమీపమున యేసు చేసిన పరిచర్యను గూర్చి మార్కు వివరించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కపెర్నహూము సమీపమున

మార్కు 1:16-20లో యేసు ఆయన మొదటి శిష్యులను పిలచుటను గూర్చి నమోదు చేస్తూ మార్కు ఆరంభించాడు. ఈ భాగములో, ప్రజలు యేసుకు స్పందించిన ఒక విధానము సంపూర్ణమైన విధేయత అని మనము చూస్తాము. ఆయనను వెంబడించుమని యేసు వారికి చెప్పాడు, గనుక వారు చేయుచున్న పనిని విడిచిపెట్టి వారాయన శిష్యులైయ్యారు.

తదుపరి, మార్కు 1:21-34లో కపెర్నహూములో బోధించుచు, అద్భుతకార్యములు చేయుట ద్వారా యేసు సువార్తను ప్రకటించాడు.

ఈ సమయములో యేసు యొక్క కీర్తి గలిలయయందంతట వ్యాపించుట మొదలైంది, ఆయన పరిచర్యయందంతటా అదలా కొనసాగుతూనే ఉంది. పెరుగుతున్న ఆయన కీర్తివలన, యేసు చుట్టూ సమూహాలు సమకూడుట ఆరంభించాయి, చాలాసార్లు సువార్తను ప్రకటించే మరియు ప్రదర్శించే ఆయన సామర్థ్యమును అవరోధించాయి. గనుక, మెస్సీయగా తనను పొగడవద్దని ఇతరులను ఆయన ఆజ్ఞాపించాడు.

మార్కు 1:35-45లో మనము చూస్తున్నట్లుగా, తదుపరి యేసు కపెర్నహూమును విడచి ఇతర సమీప గ్రామములలో బోధించుట మరియు అద్భుతకార్యములు చేయుట ఆరంభించాడు. కొంతమట్టుకు ఆయన బోధన మరియు అద్భుతకార్యముల ద్వారా సువార్త ప్రకటించాలని యేసు సమీప గ్రామములకు తరలి వెళ్లాడు. అయితే స్వేచ్ఛగా పరిచర్య చేయుటకు ఆటంకము కలిగించుచున్న కపెర్నహూములోని సమూహాల నుండి తప్పించుకొనుటకు కూడా ఆయన ఇలా చేశాడు. ఆయన ఇంతకు ముందు చేసినట్లుగా, తనను గూర్చిన సంగతులను చెప్పవద్దని ఆయనను ఎదుర్కొనిన వారిని ప్రోత్సహించాడు.

తరువాత, మార్కు 2:1-3:6లో మనము చదువినట్లుగా, యేసు కపెర్నహూముకు వచ్చి యూదు నాయకులతో వివాదించినట్లుగా మార్కు నివేదించాడు.

మార్కు సువార్త యొక్క ఈ భాగము పాపములను క్షమించు యేసు అధికారమును, పాపులకు పరిచర్య చేయు ఆయన నీతిని, మరియు విశ్రాంతి దినమును గూర్చిన ఆయన బోధన వంటి విషయాలను చర్చిస్తుంది. అయితే వృద్ధిచెందుతున్న ఆయన కీర్తి యొక్క మరొక పర్యవసానమును కూడా ఇది పరిచయం చేస్తుంది. యేసు యొక్క విమర్శకులు మరియు ఆయనను మరింత బలముగా వ్యతిరేకించే వారి సంఖ్య పెరగడం ఆరంభమయ్యింది. వాస్తవానికి, యేసు యొక్క మరణ ఛాయను చూపిస్తూ ఈ భాగము ముగుస్తుంది. మార్కు 3:6లో, యేసును వ్యతిరేకించువారు చాలా ఆగ్రహముతో ఉన్నారు గనుక వారిలో చాలామంది ఆయనను హతము చేయడానికి ప్రణాళికను వేస్తున్నట్లు మార్కు నివేదించాడు.

> **ఆయన ప్రసంగము మరియు ఆయన అద్భుతకార్యముల వలన యేసు అంగీకరించబడలేదు. క్రొత్త నిబంధనను మనము చదివినప్పుడు, ప్రజలెందుకు ఆయనను అంగీకరించకూడదు? ఆయన శక్తిని వారెందుకు చూడకూడదు? ఆయన బోధను వారెందుకు వినకూడదు? అని మనము ఆలోచిస్తాము. అయితే క్రీస్తు బోధన ... అనేక విషయాలు ప్రజలు దానిని తిరస్కరించడానికి కారణమయ్యాయి. వాటిలో ఒకటి ఏమనగా ఆయన సందేశము వారికి కావలసినది కాదు. వారు రాజ్యమును ఈ భూమిపై ఆశించారు. హృదయములోకి ప్రవేశించి,**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రజల జీవితాలను మార్చే రాజ్యము గూర్చి, అనగా ప్రజల హృదయాల్లో దేవుని పాలన మరియు ఏలుబడిని గూర్చి ఆయన మాట్లాడుతున్నాడు. ఆయన బోధన హృదయాల్లోకి చొచ్చుకుపోయింది కాబట్టి కూడా ఇలా జరిగింది. మరియు వాస్తవానికి ఆయన అద్భుతాలను కూడా వారు అసహ్యించుకున్నారు, ఎందుకంటే ఆయన బోధను అనంగీకరించని క్రీస్తు శత్రువులకు ఆయన అద్భుతాలు ఒక విధముగా ఆయన ప్రకటిస్తున్నవాటిని ధృవీకరిస్తున్నాయని తెలుసు. కాబట్టి పడిపోయిన హృదయం సాధారణంగా లేదా సిద్ధంగా దేవుని బోధను అంగీకరించదు, మరియు క్రీస్తు పరిచర్య దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ, ఏలయనగా ఇక్కడ మనుష్యుల మధ్యలో దేవుడున్నాడు, అయినను మనుష్యులు ఆయన్ను తిరస్కరించారు.
>
> డా. జెఫ్ లోమాన్

> చాలాసార్లు మనము మన అజెండాలతో దేవుని చెంతకు వస్తాము. ఆయన ఎలా ఉంటాడో లేదా ఎలా పనిచేస్తాడో అను విషయాలపై మనకు మన సొంత భావాలు ఉంటాయి. మరియు ఆయన మన అజెండాలను, మన ఊహలను తిరస్కరిస్తే, చాలాసార్లు మనం సహించము. గనుక, యేసు వారు ఆశించిన రాజ్యానికి తగినట్లుగా లేని రాజ్యమును గూర్చి ప్రకటిస్తూ వచ్చినప్పుడు ప్రజలు ఆయనను ద్వేషిస్తారు. మెస్సీయ ఇలా ఉండాలనే వారి యొక్క ముందస్తు అంచనాలకు సరిపోని మెస్సీయగా ఆయన వస్తున్నాడు. గనుక, అయన వారి ఊహలను కలవరపరచాడు. మరియు అది మనకు ఇష్టముండదు. కొన్నిసార్లు యేసు ద్వేషించబడ్డాడు ఎందుకంటే మతాధికారులకు చాలా భిన్నమైన ప్రణాళికతో ఆయన వచ్చాడు. మతపరమైన పాత్రల్లో వారు కలిగియున్న అధికారమును, ఘనతను మరియు ప్రతిష్ఠను తొలగించే రాజ్యమును ప్రకటిస్తూ వచ్చాడు, మరియు వాటిని ఏమి చేయకూడదు అని వారు ఆశించారు. కాబట్టి మన అజెండాలతో దేవునిని సమీపించిన ప్రతి సారి, ఆయన యొద్దకు దీన మనస్సు, బోధను అంగీకరించు హృదయము, మన మార్గములో ఆయన ఏమి చేసినను ఆయనపై ఆధారపడు విధముగా ఆయనను సమీపించుటకు బదులుగా మనము ఆయనకు వ్యతిరేకముగా ఉంటున్నాము.
>
> డా. కే. ఎరిక్ థోయెన్స్

కపెర్నహూము సమీపమున యేసు యొక్క పనిని గూర్చి మనము అవలోకనము చేశాము గనుక మార్కు 3:7-6:13లో ఆయన పరిచర్యను గలిలయ ప్రాంతమందంతటా ఏ విధముగా విస్తరింపజేశాడో చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## గలిలయ ప్రాంతము

ఈ దశలో, కపెర్నహూము ఆవల మిగిలియున్న ప్రాంతములోకి వెళ్లుచూ, క్రొత్త ప్రాంతాల్లో దేవుని రాజ్యము యొక్క సమీపతను గూర్చి యేసు ప్రకటించాడు మరియు ప్రదర్శించాడు. ఆయన ఈ ప్రదేశాల్లో మారుమనస్సు మరియు విశ్వాసములను గూర్చి ప్రకటించాడు, సమూహాలను ఆకర్షించుట కొనసాగించాడు, మరియు బలమైన వ్యక్తిరేకతను ఎదుర్కొన్నాడు.

ఈ భాగము మార్కు 3:7-12లో సమూహము నుండి యేసు యొక్క ఉపసంహారణతో ఆరంభమౌతుంది. యేసు తన యొక్క కీర్తిని అదుపుచెయ్యాలని ప్రయత్నించినప్పటికీ కూడా ప్రతిచోటా వ్యాపించిందని ఉద్ఘాటించుట ద్వారా ఈ పేరా ఈ భాగమంతటికీ వేదికను ఏర్పాటు చేస్తుంది. మరియు తత్ఫలితముగా ఆయన చుట్టూ చేరిన జనసంద్రము ఆయన పరిచర్యను ఆటంకపరిచింది. యేసు తన పరిచర్యను గలిలయలోని ఇతర ప్రాంతములోకి విస్తరించుటకు ఈ ఆటంకం ఒక కారణంగా అగుపడుతుంది.

మార్కు 3:13-19లో మనము చదువునట్లుగా, ఈ కథనము యొక్క తరువాత భాగము ఆయనకు ప్రత్యేకమైన శిష్యులుగా ఉండునట్లు యేసు పండ్రెండుగురు అనుచరులను నియమించుటను నివేదిస్తుంది. సువార్త ప్రకటించుటలో మరియు అద్భుత కార్యములు చేయుటలో ఆయనకు సహాయముగా ఉండునట్లు యేసు ఈ పండ్రెండుగురు శిష్యులను నియమించాడు. కాని తుదకు ఈ శిష్యుల్లో ఒకడు యేసును మోసము చేస్తాడని కూడా మార్కు ఆయన పాఠకులకు జ్ఞాపకం చేశాడు. యేసు యెడల వ్యతిరేకత కేవలము ఆయన శత్రువుల నుండియే రాదు, కాని ఆయన సన్నిహిత అనుచరుల నుండి కూడా వస్తుంది.

దీని తరువాత, మార్కు 3:20-35లో మనము చూస్తున్నట్లుగా, ధర్మశాస్త్రోపదేశకులు మరియు తన సొంత కుటుంబీకుల నుండి యేసు ఎదుర్కొనిన వ్యతిరేకతను గూర్చి మార్కు నివేదించాడు. అద్భుతమైన శక్తితో యేసు రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచుండగా, ఆయన అన్ని వైపులా వ్యతిరేకతను ఎదుర్కొన్నాడని ఈ కథనము చూపిస్తుంది. ఆయనను మెస్సీయగా అంగీకరించుటకు బదులు, అయనకు దయ్యము పట్టిందని ధర్మశాస్త్రోపదేశకులు నమ్మారు, మరియు ఆయనకు మతిభ్రమించిందని తన సొంత కుటుంబీకులు నమ్మారు.

దీని తరువాత, మార్కు 4:1-34లో దేవుని రాజ్య సువార్తను యేసు ఉపమానముల ద్వారా ప్రకటించాడు. యేసు అవిశ్వాసులతో ఉన్నప్పుడు, సాధరణంగా ఉపమానముల ద్వారా ఉపదేశించాడు. నమ్మినవారికి దేవుని రాజ్యమును ప్రత్యక్షపరచుటకు, నమ్మనివారికి మర్మముగా ఉంచుటకు ఆయన ఇలా చేశాడు. మార్కు 4:11-12లో ఆయన తన శిష్యులకు చెప్పినట్లుగా:

> అందుకాయన దేవుని రాజ్య మర్మము (తెలిసికొనుట) మీకు అనుగ్రహింపబడియున్నది గాని వెలుపలనుండువారు ఒకవేళ దేవునివైపు తిరిగి పాప క్షమాపణ పొందుదురని, “వారు చూచుటకైతే చూచియు కనుగొనకను, వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుట కును అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్నవని వారితో చెప్పెను!” (మార్కు 4:11-12).

విచారకరంగా, కొన్నిసార్లు యేసు యొక్క ఉపమానాలు ఆయన శిష్యులకు కూడా సందేహము కలిగించాయి. కాని ఈ విధముగా జరిగినప్పుడు, వారు అర్థము చేసుకున్నారను నిర్ధారణ కొరకు యేసు ఏకాంతములో తన అర్థమును తెలియజేశాడు.

మార్కు కథనము యొక్క ఈ భాగములోని ఉపమానాల్లో ప్రధాన బిందువు ఏమనగా సువార్త ప్రకటించుట ద్వారా నెమ్మదిగా వృద్ధి చెందుతున్న సుదీర్ఘ ప్రక్రియ తరువాతే దేవుడు తన రాజ్యమును సంపూర్ణముగా తీసుకువస్తాడు. దేవుని రాజ్యమును యేసు భువికి తెస్తున్నాడు. అయితే అయన వలెనే ఆయన అనుచరులు కూడా శ్రమను మరియు వ్యతిరేకతను ఎదుర్కొనాలని ఆశించే విస్తృత మార్గములో ఆయన దీనిని చేస్తున్నాడు.

యేసు ఉపమానములపై మార్కు కథనము తరువాత మార్కు 4:35-5:43లో శక్తిని గూర్చిన అనేక ప్రదర్శనలు ఉన్నాయి. ఇక్కడ, యేసు వాతావరణమును నియంత్రించాడని, దయ్యాలను వెళ్లగొట్టాడని, రోగులను స్వస్థపరచాడని, మరియు మృతులను లేపాడని మార్కు నివేదించాడు. ఈ కథలన్నిటిలో, ప్రమాద నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులయ్యారు. అయితే యేసు వారిని అద్భుతముగా రక్షించిన పిమ్మట, వారి భయము మరింత పెరిగింది ఎందుకంటే ఈ అధికారముగల వ్యక్తి నిజముగా ఎవరో వారికి అర్థము కాలేదు.

> శిష్యులు, యేసు యొక్క అనుచరులు, సువార్తలో కొన్నిసార్లు యేసు విచిత్ర పనులు చేయుటను, అద్భుతాలు చేయుటను చూచినప్పుడు భయమును వెల్లడిపరచారు. దేవుడు కార్యము చేస్తున్నప్పుడు వారు భయము వ్యక్తపరచారు. ఉదాహరణకు మార్కు 4లో, సముద్రములో గొప్ప తుఫాను మధ్యలో శిష్యులు ఉన్నారు. అలలు దోనెను కొట్టినప్పుడు, దోనే మునిగిపోతున్నట్లుగా కనిపిస్తుంది, మరియు యేసు తలగడమీద నిద్రిస్తున్నాడు. కావున ఆయన దోనెను వెలుపలకు తెచ్చుటలో వారికి సహాయపడతాడను నిరీక్షణతో వారు యేసును మేల్కొల్పి, "బోధకుడా, మేము నశించిపోవుచున్నాము; నీకు చింతలేదా?" అని అన్నారు. యేసు లేచి మౌనముగా ఉండుమని గాలిని మరియు అలలను గద్దించాడు. గనుక వారు రక్షించబడ్డారు మరియు తుఫానును చూచి వారు మరింత భయపడ్డారు, అయితే వారు మిక్కిలి భయపడిరి అని మార్కు ఇప్పుడు చెప్తున్నాడు. మంచిది, వారెందుకు భయపడ్డారు? తుఫాను ఇక లేదు; నీరు మౌనముగా ఉంది. వారు ఎందుకు భయపడ్డారు అంటే గాలిని మరియు అలలను నిమ్మళించు ఒకే ఒక వ్యక్తి గాలిని మరియు అలలను సృష్టించిన వ్యక్తి, దేవుడే అని వారికి తెలుసు. గాలి మరియు అలలను నిమ్మళించిన దేవునితో పాటు వారు దోనెలో ఉన్నామని వారు గ్రహించారు. అది వారిలో భయము కలిగించింది ఎందుకంటే ఈయన ఏ విధమైన దేవుడో వారికి తెలుసని నేను అనుకోవడము లేదు. వారు ఉచ్చులో పడిపోయిన విధముగా ఉన్నారు, మరియు యేసు వ్యక్తిత్వము వారికి తెలిసియుండలేదు.
>
> డా. ఫ్రాంక్ థెయ్ల్మాన్

శక్తిని గూర్చిన ఈ ప్రదర్శనల తరువాత, మార్కు 6:1-6లో స్వస్థలమైన నజరేతులో యేసు ఎదుర్కొనిన వ్యతిరకతను గూర్చి మార్కు వ్రాశాడు. ఆయన పరిచర్యలోని ఈ దశలో అనేకమంది ప్రజలు యేసును బలంగా వ్యతిరేకించారని ఈ కథనము పునరుద్ఘాటిస్తుంది. ఆయన సువార్త శక్తితో ప్రబలుతుండగా, మరియు ఆయనను అనుసరిస్తున్న జనసంద్రము వృద్ధిచెందుతుండగా, ఆయన స్వస్థలములోని ప్రజలే ఆయనను మరియు ఆయన సువార్తను తిరస్కరించారు.

చివరిగా, మార్కు 6:7-13లో గలిలయ ప్రాంతములోని యేసు పరిచర్యను గూర్చిన కథనము పండ్రెండుగురు శిష్యులను పంపుటతో ముగియబడుతుంది. పాలస్తీన దేశమంతటా రాజ్య సువార్త ప్రకటించుటకును మరియు అద్భుతాలను చేయుటకును యేసు 12 మంది శిష్యులను పంపాడు. శిష్యులు మారుమనస్సు మరియు విశ్వాసమును గూర్చిన సువార్తను ప్రకటించుచుండగా, ప్రజలు ఆయనకు స్పందించిన విధముగానే వారికి కూడా స్పందిస్తారని యేసు స్పష్టము చేశాడు. కొంతమంది వారిని అంగీకరిస్తారు, కాని కొందరు వారిని తిరస్కరిస్తారు. వ్యతిరేకత మధ్యలో కూడా దేవుని రాజ్యము విస్తరిస్తుందని యేసు తరచు బోధించాడు.

గలిలయ పరిసర ప్రాంతాల్లో మరియు కపెర్నహూము సమీపమున యేసు యొక్క సువార్త పరిచర్యను నివేదించిన తరువాత, మార్కు 6:14-8:26లో గలిలయ ఆవల యేసు పరిచర్యలో మెస్సీయ యొక్క శక్తి వైపు మార్కు తన దృష్టిని మలచాడు.

## గలిలయ ఆవల

గలిలయ ఆవల యేసు యొక్క పరిచర్యను నమోదు చేయుటలో, మనము చూచిన కొన్ని అంశాలను ఉద్ఘాటించుట మార్కు కొనసాగించాడు. రాజ్య ప్రకటన ప్రబలమును, ఔత్సాహిక జనసంద్ర ప్రతిస్పందనను, మరియు యేసు వ్యతిరేకస్తుల వృద్ధిచెందుతున్న సంఖ్యను గూర్చి ఆయన నివేదించాడు.

కాని శిష్యులను నూతన విధానాల్లో దృష్టించుట కూడా మార్కు మొదలుపట్టాడు. ముందున్న కష్ట దినాల కొరకు యేసు వారికి శిక్షణ ఇచ్చిన మార్గాలను ఆయన ఉద్ఘాటించాడు. వారు ఆయన బోధను అపార్థము చేసుకున్న విధానాలను మరియు ఆయన యెడల వారు చేసుకున్న ఒప్పందాలలో విఫలమైన మార్గాలను ఆయన జ్ఞాపకం చేశాడు.

గలిలయ ఆవలి యేసు యొక్క పరిచర్యను గూర్చిన మార్కు నివేదన మార్కు 6:14-29లో యేసు యొక్క వృద్ధిచెందుతున్న కీర్తిని ఉద్ఘాటించుటతో ఆరంభమౌతుంది.

గతములో, యేసు తన పరిచర్యను కపెర్నహూము పరిసరాలకు మాత్రమే పరిమితం చేసినప్పుడు, ఆయన కీర్తి గలిలయ ప్రాంతమంతటనూ వ్యాపించింది. మరియు ఇప్పుడు ఆయన కీర్తి ఆయనకు ముందే కొనసాగుతుంది. యేసు గలిలయ శివార్లలో ఉండగా, ఆయన కీర్తి పాలస్తీనాయందంతట మరియు రాజైన హేరోదుకు కూడా వ్యాపించింది. యేసు గుర్తింపును గూర్చిన ప్రశ్నను చర్చించుటకు మార్కు ఈ అవకాశమును కూడా ఉపయోగించాడు. ప్రత్యేకముగా, రాజైన హేరోదు యోహానును హతమార్చాడు గనుక యేసు బాప్తిస్మమిచ్చు యోహాను కాలేదు అని మార్కు వివరించాడు.

తరువాత, మార్కు 6:30-56లో అనేక అద్భుతాలను మార్కు నివేదించాడు. ఈ భాగము యేసు సమూహము నుండి తన్నుతాను ఉపసంహరించుకొనుటతో ఆరంభమౌతుంది, కాని తరువాత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సమూహములు అసలు ఎందుకు కూడుకున్నారో తెలియజేయు అనేక శక్తి కార్యాలను అది వివరిస్తుంది. 5,000 మందికి ఆహారము పంచుట ద్వారా, 4000 మందికి ఆహారము పెట్టుట ద్వారా, గలిలయ సముద్రములో నీటిపై నడచుట ద్వారా, మరియు చెవిటి మూగవాడిని స్వస్థపరచుట ద్వారా యేసు ఆయన శక్తిని కనుపరచాడు. ఆయన అద్భుతాలు సృష్టియంతటిపై నిశ్చయమైన ఆయన నియంత్రణను చూపిస్తున్నాయి. ఈ శక్తివంతమైన అద్భుతాల కారణముగా, యేసు వెళ్లిన ప్రతిచోట జనసంద్రము ఆయనను అనుసరించింది. కొన్నిసార్లు వారాయనకు ముందుగానే నడచారు.

యేసు అద్భుతాల తరువాత, మార్కు 7:1-23లో పరిసయ్యుల నుండి కొనసాగుతున్న వ్యతిరేకతను మార్కు నివేదించాడు. పాత నిబంధన ధర్మశాస్త్రమును పాటించు సరైన పద్ధతిపై, సంప్రదాయాల విలువపై, మరియు పరిశుద్ధత యొక్క స్వభావముపై యేసుకు మరియు పరిసయ్యులకు మధ్య సంఘర్షణ జరిగింది. తత్ఫలితముగా, యేసుకు మరియు ప్రభావవంతమైన యూదు పార్టీలకు మధ్య ఈ ఉద్రిక్తత కొనసాగింది.

చివరిగా, మార్కు 7:24-8:26లో మార్కు మరొక అద్భుతాల భాగమును నివేదించాడు. యేసు సమూహముల నుండి తప్పించుకొనుట లేదా నిరోధించుటను గూర్చిన ప్రకటనలతో ఈ భాగము ఆరంభమౌతుంది మరియు ముగుస్తుంది. ఈ ప్రకటనలకు మధ్య, యేసు యూదులకు మరియు అన్యులకు మధ్య అనేక అద్భుతాలు చేసెను అని అది నివేదిస్తుంది. కొంతమంది అన్యులు ఆయన యెడల విశ్వాసము చూపించారని కూడా అది నివేదిస్తుంది.

ఈ అద్భుతాల జాబితా మధ్యలో, యేసు శిష్యుల యొక్క తప్పులపై మార్కు ప్రత్యేక దృష్టి పెట్టాడు. మునుపు ఆయన పరిచర్యలో, మార్కు 4:13లో మనము చూచినట్లుగా, విత్తువాని ఉపమానమును అర్థము చేసుకొనుటలో శిష్యులు విఫలమయ్యారు. మరియు ఈ సమయములో, ఆయన బోధనలలో కొన్నింటిని వారింకను అర్థము చేసుకొనే పరిస్థితిలో లేరు. కాబట్టి, యేసు వారిని ప్రత్యక్షంగా ప్రతిఘటించాడు. మార్కు 8:14-17లో మార్కు యొక్క నివేదనను వినండి:

> వారు తినుటకు రొట్టెలు తెచ్చుటకు మరచిరి; దోనెలో వారియొద్ద ఒక్క రొట్టె తప్ప మరేమియు లేకపోయెను. ఆయన చూచుకొనుడి; పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చియు హేరోదు పులిసిన పిండినిగూర్చియు జాగ్రత్తపడుడని వారిని హెచ్చరింపగా వారుతమయొద్ద రొట్టెలు లేవేయని తమలోతాము ఆలోచించుకొనిరి. యేసు అది యెరిగి మనయొద్ద రొట్టెలు లేవేయని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? వివేచింపలేదా? మీరు కఠినహృదయము గలవారై యున్నారా?" (మార్కు 8:14-17).

యేసు ఆత్మీయ దుర్మార్గమును గూర్చి మాట్లాడుచున్నాడు, కాని ఆయన శిష్యులు తమ కడుపు కొరకైన రొట్టెను గూర్చి ఆయన మాట్లాడుచున్నాడని తలంచారు. యేసు వారిని గూర్చి నిరుత్సాహపడినట్లు సులభంగా గమనించవచ్చు.

మెస్సీయగా యేసు శక్తిని గూర్చి మార్కు నివేదించిన వాటన్నిటిలో, ఆయన నిజముగా క్రీస్తు అని యేసు యొక్క అద్భుతాలు మరియు బోధన రుజువుచేశాయి. అయితే, చాలామంది ఆయన్ను ఎందుకు వ్యతిరేకించారు? ఆయన్ను ఎందుకు తిరస్కరించారు? ఆయన్ను అనుసరించుటలో మరియు అర్థము

చేసుకొనుటలో ఆయన శిష్యులకు ఎందుకు కష్టమైంది? ఎందుకంటే, ప్రజలు ఆశించిన మెస్సీయగా యేసు లేడు. వారు ఆశించినట్లుగా ఆయన రాజకీయ ఆధిపత్యం చేయుటకు బదులుగా, సువార్తను ప్రకటించి ఇతరుల అవసరాలను తీర్చుటకు తన శక్తిని ఉపయోగించాడు.

> మొదటి శతాబ్దపు ఆధారాలు యేమని చెప్తున్నాయంటే యూదులు, ప్రత్యేకముగా, దేవుని రాజ్యమును స్థాపించి, రోమీయులను వెళ్లగొట్టి, రోమీయులను ఓడించి, మరియు యెరూషలేమును కేంద్రముగా చేసుకొని అక్కడ దేవుని రాజ్యమును స్థాపించు ఒక రాజరిక, సైనిక మెస్సీయ కొరకు ఎదురుచూస్తున్నారు. గనుక ఆ దృష్టిలో ఇది చాలా జాతీయవాదముగా ఉంది. జాతీయవాదమును నెరవేర్చుచున్నాను అను సూచనలను యేసు చూపించలేదుగాని, వాస్తవానికి ఆయన మరింత విస్తృత దృష్టిని కలిగియున్నాడు. ఇది రోమీయులను గూర్చినది కాదు; వాస్తవానికి ఇది సృష్టిని గూర్చినది. సృష్టి పడిపోయిన స్థితిలో ఉంది, మరియు యేసు దానిని తిరగవేయడానికి, దేవుని రాజ్యమును భూమిపై స్థాపించుటకు — మరొక్కసారి స్థాపించుటకు —వచ్చాడు. ఆ రాజ్యము యొక్క అర్థము ఏమనగా పాపమును, సాతానును, మరియు మరణమును ఓడించడం. కాబట్టి యేసు కేవలము ఒక రాజకీయ, సైనిక విజయము కంటే మరింత గొప్ప విషయాన్ని చూస్తున్నాడు.
>
> డా. మార్క్ స్ట్రాస్

> ఇశ్రాయేలుకు రాజ్యమును పునరుద్ధరించడానికి ఎవరో వస్తారని యూదులు ఐదు లేదా ఆరు వందల సంవత్సరాలుగా వేచి చూస్తున్నారు. వారికి రాజు లేడు, వారికి స్వాతంత్ర్యమూ లేదు. కావున, మొదటి శతాబ్దము పాలస్తీనాలో గొప్ప ఉద్రిక్తత ఏర్పడింది, గనుక యేసు వచ్చి రాజ్యమును ప్రకటిస్తూ తానే మెస్సీయనని సూచనలిస్తునప్పుడు, ఆయన ఏమి చెప్తున్నాడో వినుటకు వేగిరముగా ఉన్నారు. వారేమి ఆశిస్తున్నారు? మంచిది, బహుశా దేవాలయమును పునరుద్ధరించు వానికొరకు వారు ఆశిస్తున్నారు; ఇప్పుడు దేవాలయము అన్యమత రాజైన మహా హేరోదు ద్వారా పునర్నిర్మించబడింది – అది నిజముగా దేవుడు ఆశించిన దేవాలయమేనా – అను సందేహాలు కలిగాయి. దానికి మించి, ఇశ్రాయేలును దేవుడు విడిపించాలని, పాత నిబంధనలో ఆయన చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని వారు ఆశిస్తున్నారు. దేవుడు ఆయన వాగ్దానములను ఎక్కడ నెరవేర్చుతాడు? వారు ప్రత్యేకముగా ఆశిస్తున్నది ఇదే, కాని దాని ద్వారా బహుశా వారి అర్థమేమిటంటే, సరే మనమిక్కడ, రోమీయుల ఆక్రమణలో ఉన్నాము, ఖచ్చితముగా దేవుడు ఆయన వాగ్దానములను నెరవేర్చితే, రోమీయుల నుండి విడిపిస్తాడు. మరియు బహుశా వారు రాజకీయ స్వాతంత్ర్యం ఆశిస్తున్నారు. అప్పుడు, యేసు తానే మెస్సీయగా, దేవాలయమును తానే పునర్నిర్మించువానిగా

— ఆయనే నిజమైన దేవాలయముగా — మరియు రాజ్యమును తెచ్చువానిగా తన్ను తాను ప్రకటించుకొనుట క్రొత్త నిబంధన గ్రంథములో మనకు కనిపిస్తుంది, కాని వాస్తవానికి అది రాజకీయ స్వాతంత్ర్య యూదు రాజ్యము కాదు. వాస్తవానికి, రాజైన యేసుక్రీస్తు సమస్త ప్రపంచము మీద ప్రభువు అను సమాచారముగా అది ఉంటుంది. కాబట్టి, వారు ఊహించిన దానికంటే అది కొంచెము భిన్నముగా ఉంది, కాని అది వాగ్దానము చేయబడిన దానియొక్క నెరవేర్పుగా ఉంది.

డా. పీటర్ వాల్కర్

యేసు ఎటువంటి మెస్సీయ అను విషయముపై పండ్రెండుగురు శిష్యులు ఎదుర్కొనిన ఉద్రిక్తతనే మార్కు యొక్క వాస్తవిక శ్రోతలు కూడా అనుభవించియుంటారు. క్రైస్తవ్యము మంచిగా అంగీకరించబడిన కాలములోనే రోములోని సంఘము స్థాపించబడింది. ఆదిమ సంఘము వలెనే, యేసు భూమిపై తన రాజ్యమును సంపూర్ణము చేయుటకు త్వరగా వస్తాడని వారు కూడా భావించియుంటారు. అయితే బదులుగా, గడుస్తున్న సంవత్సరాల్లో నీరో ఆధ్వర్యంలో భయంకరమైన శ్రమ మరియు హింస ఎదురయ్యాయి. కాబట్టి, ఆయన అనుచరులు ఆశించిన రీతిలో ఆయన కార్యములు చేయనప్పటికీ యేసు ఎల్లప్పుడు శక్తివంతమైన మెస్సీయగా ఉంటాడని మార్కు స్పష్టము చేశాడు. మరియు ఆయన శక్తివంతమైన మెస్సీయ గనుక, సరైన సమయములో ఆయన వాగ్దానము చేసిన రీతిగానే రాజ్యమును జయముతో సంపూర్ణము చేస్తాడని విశ్వాసులు నమ్మవచ్చు. అయితే ఈ సమయంలో, ఆయన ప్రభువుగా ఉన్నాడు మరియు మనము ఎటువంటి శ్రమలను ఎదుర్కొనినప్పటికీ వాటిలో ఆయన మనలను కాపాడతాడు.

మెస్సీయ శక్తిని వివరిస్తూ మార్కు ఇచ్చిన సుదీర్ఘ కథనము తరువాత, ఈ సువార్త యొక్క మూడవ ప్రధాన భాగముకు మనము వచ్చాము: 8:27-30లో అపొస్తలులు మెస్సీయను ధృవీకరించుటను నివేదించు చిన్న భాగము.

## మెస్సీయను గూర్చి అపొస్తలుల యొక్క ధృవీకరణ

కైసరియ ఫిలిప్పీ మార్గములో జరిగిన గొప్ప దృష్టాంతము ఇది, అక్కడ ఆయన క్రీస్తు అను ఒప్పుకోలును శిష్యుల నోటి నుండి యేసు చెప్పించాడు. ఇది మార్కు సువార్తకు కేంద్ర బిందువుగా ఉందని దాదాపు ప్రతి మార్కు సువార్త పండితుడు అంగీకరిస్తాడు.

సువార్త యొక్క మొదటి వచనములో, మార్కు ఇలా వ్రాశాడు, "దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సువార్త ప్రారంభము." యేసు "క్రీస్తు," మెస్సీయ. కాని ఆ వచనము తరువాత, "క్రీస్తు" అను పదము మార్కు సువార్తలో మరెక్కడనూ కనిపించదు. కాబట్టి మార్కు యేసును క్రీస్తుగా మాట్లాడలేదు. శిష్యులు ఆయనను క్రీస్తుగా పిలచిన విషయమును, లేదా ఆయనకు సాక్ష్యులుగా ఉన్న ప్రజలు ఆయన్ను క్రీస్తుగా ఊహించిన విషయమును, లేదా దయ్యాలు క్రీస్తు అను పదమును ఉపయోగించిన విషయమును కూడా ఆయన నివేదించలేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవానికి, యేసును గుర్తించుటకు ప్రయత్నించిన ప్రతియొక్కరూ తప్పుచేశారు. అయన కేవలము అద్భుతాలు చేయువాడని, లేదా ప్రవక్తయని, లేదా బాప్తిస్మమిచ్చు యోహాను అని, లేదా వెర్రివాడని, లేదా బయల్జెబూలు అను దయ్యము పట్టినవాడు అని వారు తలంచారు. కాని ఈ సమయములో, ఆయన నిజముగా ఎవరో అను విషయాన్ని తన శిష్యులు గుర్తించునట్లుగా చేయుటకు ఇది సరైన సమయం అని యేసు నిర్ణయించుకున్నాడు. మార్కు 8:27-29లో వారి సంభాషణ వినండి:

> "నేను ఎవడనని జనులు చెప్పుచున్నారని" తన శిష్యుల నడిగెను. అందుకు వారు, "కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను అనియు, కొందరు ఏలీయా అనియు, మరి కొందరు ప్రవక్తలలో ఒకడనియు చెప్పు కొనుచున్నారనిరి." అందుకాయన "మీరైతే నేను ఎవడని చెప్పుచున్నారని" వారినడుగగా పేతురు, "నీవు క్రీస్తువని" ఆయనతో చెప్పెను (మార్కు 8:27-29).

8 అధ్యాయముల రుజువు తరువాత, చివరకు యేసే క్రీస్తు అని, దేవుని రాజ్యమును భువికి తెచ్చు మెస్సీయ అని అపొస్తలులు తమ విశ్వాసమును రూఢీపరచారు.

మెస్సీయను గూర్చిన అపొస్తలుల ధృవకరణ తరువాత, మార్కు సువార్త యొక్క నాల్గవ ప్రధాన భాగము మెస్సీయ శ్రమను గూర్చి చర్చిస్తుంది. ఈ భాగము మార్కు 8:31-15:47 వరకు విస్తరించింది.

ఆయన సువార్త యొక్క మొదటి సగభాగములో, ఆయనే క్రీస్తు అను మహిమగల ధృవీకరణకు నడిపించు యేసు యొక్క ప్రభావవంతమైన పరిచర్యపై మార్కు దృష్టి పెట్టాడు. కాని ఈ సమయములో, యేసు యొక్క మెస్సీయ కార్యముల యొక్క వేరొక కోణాన్ని మార్కు ఉద్ఘాటించుట ఆరంభించాడు: యెరూషలేములో ఆయన శ్రమ మరియు మరణము.

## శ్రమనొందుచున్న మెస్సీయ

మెస్సీయ శ్రమను గూర్చిన మార్కు నివేదన మూడు ప్రధాన భాగాలుగా విభజించబడుతుంది: ఆయన శ్రమ మరియు మరణము కొరకు యేసు తన శిష్యులను సిద్ధపరచుట, ఆయన శ్రమను మరియు మరణమును రేపిన యెరూషలేములోని యూదు నాయకులతో ఆయన ఘర్షణ, మరియు చివరిగా ఆయన శ్రమ మరియు మరణానుభము. ఈ భాగములలో ఒక్కొక్కదానిని మనము పరిశీలించుదము, మార్కు 8:31-10:52లోని ఆయన సిద్ధపాటుతో ఆరంభించుదము.

### సిద్ధపరచుట

యేసు ఆయన శిష్యులను సిద్ధపరచుటను గూర్చి వివరించు వాక్యభాగమును మూడు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు, ప్రతిదీ కూడా ఆయన శ్రమ, మరణము మరియు పునరుత్థానమును తెలియజేయు మాటలతో ఆరంభమౌతుంది. మొదటి భాగము మార్కు 8:31-9:29లో యేసును రాజ్యనకు ప్రభువుగా ఉద్ఘాటిస్తుంది.

దేవుని మహిమకరమైన రాజ్యమును భువికి తెచ్చే యేసు యొక్క ఆకస్మిక పద్ధతిని నివేదిస్తూ మార్కు ఆరంభించాడు, అదేదనగా 8:31-9:1లో మార్కు వివరించిన — యేసు యొక్క శ్రమ, మరణము మరియు పునరుత్థానము. ఈ భాగములోని ఆయన బోధనయంతటిలోనూ, యేసు తన సొంత శ్రమను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గూర్చి మాట్లాడాడు, మరియు సువార్త పరిచర్యను కొనసాగించుచుండగా వారు కూడా శ్రమ అనుభవిస్తారని ఆయన శిష్యులను హెచ్చరించాడు.

దీని తరువాత, మార్కు 9:2-13లో సాధారణంగా రూపాంతరమని పిలువబడే సంఘటనను నివేదిస్తూ యేసు యొక్క ప్రత్యేక అధికారమును మార్కు దృష్టించాడు. ఈ సంఘటనలో, యేసు యొక్క మహిమ పేతురు, యాకోబు మరియు యోహానులకు ప్రత్యక్షపరచబడింది. మోషే మరియు ఏలీయాలు కూడా యేసుతో కనిపించారు, యేసు పాత నిబంధన ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల బోధలను ధృవీకరించాడు మరియ కొనసాగించాడని ఇది సూచిస్తుంది. మోషే మరియు ఏలీయా కంటెను యేసును గౌరవించి, ఆయనకు విధేయత చూపించాలని దేవుడు శిష్యులకు ఆజ్ఞాపించాడు. ఈ సంఘటన ఇతర వాటన్నికంటే యేసు పట్ల నిజాయితీగా ఉండాలని వారికి జ్ఞాపకము చేస్తూ మరియు యేసు యెడల చూపించు ఆ నిజాయితీ దేవుని యెడల చూపించు నిజాయితీకి మరియు ఆయన పాత నిబంధన ప్రత్యక్షతకు స్వచ్ఛమైన ప్రతిరూపమని వారిని ప్రోత్సహిస్తూ యేసు శిష్యులను సిద్ధపరచింది.

చివరిగా, మార్కు 9:14-29లో దయ్యములను నియంత్రించగల యేసు యొక్క ప్రత్యేక సామర్థ్యమును మార్కు ఉద్ఘాటించాడు. యేసు శిష్యులు ఒక విశేషమైన కఠినమైన దయ్యమును వెళ్లగొట్టలేకపోయారు, మరియు ఆ విధమైన దయ్యాలు ప్రార్థన ద్వారా మాత్రమే వెళ్లగొట్టబడతాయని యేసు బోధించాడు. అయితే యేసు ఒక సులభమైన ఆజ్ఞ ద్వారా దయ్యమును వెళ్లగొట్టాడు. ఈ విధముగా, సమస్తముపై ఆయన తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు, మరియు తన చిత్తమును జరిగించగల అపరిమితమైన శక్తి ఆయనకున్నదని శిష్యులకు వెల్లడిపరచాడు. ఆయన చంపబడినప్పుడు వారు అనుభవించబోయే సందేహాలు, భయాలలో కూడా, వారు విశ్వాసములో నిలకడగా ఉండుటకు ఆయన శక్తి వారిని ప్రోత్సాహపరుస్తుంది.

శ్రమ, మరణము మరియు పునరుత్థానము కొరకైన యేసు సిద్ధపాటును గూర్చిన మార్కు కథనములోని రెండవ భాగము దేవుని రాజ్య విలువలను గూర్చి మాట్లాడుతుంది, మరియు ఇది మార్కు 9:30-10:31లో కనిపిస్తుంది.

యెరూషలేము కొరకైన యేసు సిద్ధపాటును గూర్చిన మార్కు కథనములోని ప్రతి భాగమువలెనే, ఇది కూడా యేసు తన శ్రమ, మరణము మరియు పునరుత్థానము గూర్చి తెలియజేయుటతో ఆరంభమౌతుంది. ఆ సంఘటనల కొరకు శిష్యుల యొక్క సిద్ధపాటును మార్కు ఇంకనూ ఉద్ఘాటించుచున్నాడను విషయాన్ని చూచుటలో ఇది మనకు సహాయపడుతుంది. ఈ ప్రవచనము తరువాత, మానవులు విషయాలకు తీర్పుతీర్చిన విధముగా దేవుడు తీర్పుతీర్చడు అని వివరించుచూ యేసు తన శిష్యులను సిద్ధపరచుట కొనసాగించాడు. కావున, వారు ఏ శ్రమనొందినను, మరియు వారి జీవితాలలో ఏ వింత విషయాలు జరిగినను, ప్రపంచము తీర్పుతీర్చు విధముగా వారు తీర్పు తీర్చకూడదు. బదులుగా, దేవుడు తన రాజ్యమును తెచ్చుటకు మరియు యేసును మహిమపరచుటకు ఈ సంఘటనలను ఉపయోగిస్తున్నాడని ఎరిగి వారు ఒక నిశ్చయత కలిగి ఉండాలి.

మార్కు 9:30-31లో యేసు ప్రవచనము తరువాత, దేవుని రాజ్య విలువలను గూర్చిన యేసు బోధను మార్కు నివేదించాడు. ఈ భాగములో, జీవితములోని ఐదు భాగాలలో ప్రాపంచిక వ్యవస్థలు దేవుని సత్యముతో ఏ విధముగా సంఘర్షణ కలిగి ఉంటాయో యేసు చూపించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మొదట, మార్కు 9:32-42లో యేసు గౌరవమును గూర్చి మాట్లాడాడు, మరియు దేవుని రాజ్యములో అధికముగా గౌరవించబడిన వారు జీవితములో తక్కువగా గౌరవించబడతారని సూచించాడు.

రెండవది, మార్కు 9:43-50లో యేసు విలువను గూర్చి మాట్లాడాడు. ప్రత్యేకముగా, దేవుని రాజ్య లక్ష్యాలను పొందుకొనుటలో అవరోధించునది ఏదైనా, ఈ జీవితములో అవి ఎంత అమూల్యమైనవిగా కనిపించిననూ వాటి నుండి తప్పించుకొనుమని ఆయన తన శిష్యులను హెచ్చరించాడు.

మూడవది, మార్కు 10:1-12లో యేసు వివాహము గూర్చి మాట్లాడాడు. ఆయన చెప్పేదేమిటంటే వివాహము మరియు పరిత్యాగము అనునవి మానవ నియమ ప్రకారం కాకుండా దేవుని ధర్మశాస్త్రము ప్రకారం ఉండాలి — మానవ నియమము చూడగానే న్యాయముగా కనుపించినప్పటికీ కూడా.

నాల్గవది, మార్కు 10:13-16లో యేసు పిల్లలను గూర్చి మరలా మాట్లాడాడు. యేసు మనుపు చెప్పినప్పటికీ కూడా, పిల్లలను ఆయన యొద్దకు రాకుండా ఆయన శిష్యులు వారిని అభ్యంతర పెడుతున్నారు. ప్రతిస్పందనగా, దేవుడు ఈ పిల్లలకు రాజ్యమును ఇచ్చాడని యేసు వారికి జ్ఞాపకం చేశాడు, పిల్లలను అభ్యంతరపెట్టుట ద్వారా శిష్యులు దేవునిని వ్యతిరేకిస్తున్నారు.

మరియు ఐదవదిగా, మార్కు 10:17-31లో యేసు ధనమును గూర్చి మాట్లాడాడు. ధనము యెడల తనకున్న అనుబంధమే దేవుని రాజ్య విలువలను ఆలింగనం చేసుకోకుండా అవరోధిస్తుందని యేసు చెప్పినప్పుడు దిగాలుచెందిన ధనవంతుని గూర్చిన ప్రసిద్ధిచెందిన కథ ఇది.

బోధనను గూర్చిన ఈ ప్రతి భాగములలో, యేసు దేవుని రాజ్య విలువలను గూర్చి వివరించాడు తద్వారా ఆయన శ్రమానుభవముగల మరణమును అంగీకరించుటకు, అదే విధముగా ఆయన శిష్యులుగా వారు ఎదుర్కొనవలసిన కష్టాలను వారు ఎదుర్కొనుటకు వారు మరింత సిద్ధపడతారు.

యెరూషలేము కొరకైన యేసు సిద్ధపాటును గూర్చిన మార్కు కథనములోని మూడవ భాగము మార్కు 10:32-52లో దేవుని రాజ్యములో నాయకత్వమును గూర్చి చర్చిస్తుంది.

మార్కు 10:32-34లో తన శ్రమ, మరణము మరియు పునరుత్థానమును గూర్చి ప్రవచించిన తరువాత, రాజ్యములో నాయకత్వపు ప్రశ్నను గూర్చి మూడు భాగాలుగా యేసు వివరించాడు.

మొదట, మార్కు 10:35-40లో తన శ్రమలో యాకోబు మరియు యోహానులు కూడా పాలుపొందాలని ఆయన చెప్పాడు. వారు అదే గిన్నెను త్రాగి, అదే బాప్తిస్మము పొందాలి. యేసు అనుచరులు ఆయన కొరకు వారు చేయు పరిచర్య ద్వారా ఆయన శ్రమలలో పాలిభాగస్థులు కావాలని ఈ అలంకారాలు సూచిస్తున్నాయి.

రెండవది, మార్కు 10:40-45లో రాజ్యములో నాయకత్వమును పరిచారముగా యేసు వివరించాడు. రాజ్యపు విలువలను గూర్చి మాట్లాడుటకు ముందు ఈ ఆలోచనను ఆయన రెండు మార్లు చెప్పాడు. కాని దాని వెనుక ఉన్న కారణమును వివరించుట ఇది మొదటి సారి: క్రైస్తవ నాయకులు పరిచారకులుగా ఉండాలి ఎందుకంటే సేవకునిగా ఉండి పాపము కొరకు శ్రమపొంది మరణించిన క్రీస్తు యొక్క మాదిరిని వారు అనుసరించువారిగా ఉన్నారు.

మూడవది, బర్తిమయియను గ్రుడ్డి భిక్షకుడి యెడల కనికరము చూపుట ద్వారా యేసు సేవా దృక్పథముగల నాయకత్వము కొరకైన ప్రేరేపణను కలుగజేశాడు. రాజ్యములో గొప్ప బహుమానం పొందాలను ఆశతో మాత్రమే పరిచర్య చేయు సేవకులు త్యాగాలు చేయకూడదు, కానీ వారు సేవచేయుచున్న వారి యెడల నిజమైన కనికరము కలిగియుండి త్యాగము చెయ్యాలి.

క్రైస్తవ నాయకులు భిన్నముగా ఉండాలని, వారు ప్రజలకు పరిచారకులుగా ఉండాలని యేసు పిలచాడు. మార్కు 10:45లో, ఈ అద్భుతమైన వాక్యభాగములో, గ్రీకో-రోమన్ సంస్కృతిలో తన శిష్యులకు నిజముగా ఉండవలసిన నాయకత్వపు విధానమును యేసు విశదపరచాడు. మార్కు దినములలో నాయకత్వము యొక్క ప్రధాన నిదర్శనము ఏమనగా తమ ప్రజలపై రోమీయులు అధికారమును మరియు ఆధిపత్యమును చూపించుట. మరియు యేసు ఇలా చెప్పాడు, "నేను పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని, పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను." కాబట్టి మార్కు దినములలో ప్రబలితముగా ఉన్న రోమీయుల ఆధిపత్య లక్షణమును అనుసరించక, ఆయన నాయకత్వపు విధమును అనుసరించుమని, పరిచారకునివలె నడచుకొనుమని యేసు ఆయన శిష్యులకు ఆజ్ఞాపించాడు.

డా. గ్రెగ్ పెర్రీ

దేవుని రాజ్యములో నాయకత్వము లోక నాయకత్వ పద్ధతి ప్రకారంగా యేర్పరచబడలేదని యేసు నొక్కి చెప్పాడు. బదులుగా, ఆయన యొక్క శ్రమానుభవ ఉదాహరణను అది అనుసరించాల్సిన అవసరత ఉంది.

కొన్ని విధాలుగా, ఇది రోములో ఉన్న మార్కు యొక్క పాఠకులకు నిరుత్సాహపరచే వార్తగా ఉండొచ్చు. వారి శ్రమ బాధాకరమైనది మరియు త్వరగానే దాటిపోతుంది అని వారిని ప్రోత్సహించుటకు బదులుగా, క్రీస్తును అనుసరించువారికి శ్రమ అనేది ప్రామాణికముగా ఉన్నదని మార్కు సువార్త వారికి హామీ ఇచ్చింది. కాని అదే సమయములో, ఈ వార్తకు ప్రోత్సాహకరమైన కోణము కూడా ఉంది. సంఘము యొక్క శ్రమ విజయము కొరకు క్రీస్తు ప్రణాళికలో ఒక భాగముగా ఉంది. రోమా 8:18లో పౌలు వ్రాసినట్లుగా:

> మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను (రోమా 8:18).

యేసు తన శిష్యులను సిద్ధపరచిన విధమును నివేదించిన తరువాత, మార్కు 11:1-13:37లో యూదు నాయకులను యేసు ప్రతిఘటించిన సందర్భములను మార్కు దృష్టించాడు.

## ప్రతిఘటన

ప్రతిఘటనను గూర్చిన మార్కు నివేదన రెండు ప్రధాన భాగాలుగా విభాగించబడింది: మొదట, 11:1 –12:44 వ్యతిరేకతను గూర్చిన కథనాలు. రెండవది, 13:1-37లో ఒలీవ వృత్తాంతము.

ఆయన సువార్తలోని ఈ భాగామంతటిలోనూ, యేసు యూదు నాయకుల చేతులను ఎలా బలవంతము చేశాడో మార్కు నివేదించాడు. మార్కు సువార్త యొక్క ఆరంభ భాగాల్లో, యూదు నాయకులతో ప్రతిఘటించుట కొరకు యేసు చూడలేడు; ప్రధానంగా ప్రజలు ఆయన కినికర పరిచర్యను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వ్యతిరేకించినప్పుడు ఆయన వ్యతిరేకతను ఎదుర్కొనాడు. ఈ భాగములో, ఆయన సిలువ యొద్దకు చేరుకోవడానికి యేసు క్రియాత్మకంగా వ్యతిరేకతను ఎదుర్కొన్నట్లు మార్కు నివేదించాడు.

మొదట, మార్కు 11:1-11లో యెరూషలేములోనికి యేసు యొక్క విజయవంతమైన ప్రవేశము, ఆయనను మెస్సీయ అని మరియు ఇశ్రాయేలు యొక్క నిజమైన రాజు అని బహిరంగముగా ప్రకటించింది.

తరువాత, మార్కు 11:12-14, 20-25లో వాడిపోయిన అంజూరపు చెట్టుగా ఇశ్రాయేలును ఖండించుట, మరియు వచనములు 15-19లో దేవాలయమును శుద్ధిచేయుట, యూదు నాయకుల యొక్క నైతిక స్థితిపై దాడిచేసి, ప్రజలపై వారి ప్రభావమును మరియు అధికారమును బలహీనపరచాయి.

మార్కు 11:27-12:12లో యేసు ప్రధాన యజకులతో, ధర్మశాస్త్రోపదేశకులతో, మరియు పెద్దలతో కూడా వాదించాడు. తన అధికారముపై వారి సవాలును జయించిన తరువాత, దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిరని యూదు నాయకత్వముపై ఆరోపణ చేయు ద్రాక్షతోట కార్మికుల ఉపమానమును ఆయన చెప్పాడు. ఈ సమయములో, ఆయనను పట్టుకోడానికి వారు సిద్ధపడ్డారు, కాని జనసమూహముల భయము వారిని నిరుత్సాహపరచింది.

తరువాత, మార్కు 12:13-17లో రోమా పన్ను విషయమై యేసు పరిసయ్యులతో మరియు హేరోదీయులతో వాదించి వారిని ఖండించాడు.

దీని తరువాత, మార్కు 12:18-27లో, పునరుత్థానమును గూర్చి లేఖనము బోధించు విషయాన్ని సద్దూకయ్యులు అపార్థం చేసుకున్నారని యేసు రుజువు చేశాడు.

మరియు చివరిగా, మార్కు 12:28-44లో ధర్మశాస్త్రోపదేశకులను ఆయన ఎదురించాడు. వారిలో కొందరికి ధర్మశాస్త్రము తెలిసునని ఆయన ఒప్పుకొన్నప్పటికీ, మొత్తముగా వారు దురాశ మరియు లోకాశలతో నియంత్రించబడుతున్నారని ఆయన నొక్కి చెప్పాడు.

ఒక విధముగా లేదా వేరొక విధముగా, ప్రతి పార్టీకి చెందిన ప్రభావవంతమైన యూదులతో యేసు బహిరంగ ప్రతిఘటన చేశాడు: యాజకులు, ధర్మశాస్త్రోపదేశకులు, పరిసయ్యులు, హేరోదీయులు, మరియు సద్దూకయ్యులు. ఆయనను చంపవలెనని వారిని పురికొల్పుటకు, ఆయనను ద్వేషించడానికి మరియు ఆయన మరణమును ఎదురుచూచుటకు ప్రతి సమూహముకు ఆయన ఒక కారణము ఇచ్చాడు.

యూదు నాయకత్వముతో యేసు యొక్క ప్రతిఘటనను గూర్చిన రెండవ ప్రధాన భాగము ఏమనగా యేసు మరియు ఆయన శిష్యులకు మధ్య సంభాషణ. ఈ సంభాషణ సాధారణంగా ఒలీవ సంభాషణగా పిలువబడింది ఎందుకంటే ఇది ఒలీవల కొండపై చోటు చేసుకుంది. విస్తృతంగా మాట్లాడితే, ఇది మార్కు 13:1-37 వరకు ఉంది. ఈ భాగములో, భవిష్యత్తులో వారు ఎదుర్కొనే కష్టాలను గూర్చి యేసు తన శిష్యులను హెచ్చరించాడు, తద్వారా వారు జాగ్రత్తగా ఉంటారు. ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుటకు వారు అధికారుల ముందుకు తీసుకురాబడతారని ఆయన వారికి బోధించెను. వారు కొట్టబడతారు. వారు ద్వేషించబడతారు. వారి కుటుంబాలు విడిపోతాయి. వారు ప్రకృతి వైపరీత్యాలను మరియు గొప్ప శ్రమను అనుభవిస్తారు. వాస్తవానికి, ఆయన తిరిగివచ్చు వరకు హింస మరియు శ్రమ సంఘమును ఆవరిస్తుంది.

దేవుని రాజ్యము యొక్క చివరి విజయాన్ని ఆయన శిష్యులకు నిశ్చయపరచి యేసు వారికి గొప్ప నిరీక్షణను ఇచ్చాడు. ఉదాహరణకు, మార్కు 13:26-27లో, వారు ఆయనకు నమ్మకముగా ఉన్నంతవరకు, ఆయన తన రాజ్యమును శక్తి మరియు మహిమతో సంపూర్ణముగా తెచ్చినప్పుడు గొప్ప విజయము వారి సొంతమౌతుందని ఆయన వారికి జ్ఞాపకం చేశాడు.

ఊహించినట్లుగా, యేసు తన శిష్యులకు చెప్పిన మాటలు యూదు నాయకులను ఆయనకు వ్యతిరేకముగా ప్రేరేపించుట కొనసాగించాయి. ఉదాహరణకు, మార్కు 13:1-2లో, దేవాలయము నాశనము చేయబడుతుందని యేసు తన శిష్యులకు బోధించాడు. అయితే మార్కు 14:58లో మనము చూచినట్లుగా, ఆయన మాటలు యాదృచ్చికంగా వినబడి అపార్థము చేసుకొనబడ్డాయి, కాబట్టి ఆయనపై నేరారోపణ చేసిన సమయములో దేవాలయమును నాశనము చేయుటకు ప్రణాళిక వేస్తున్నాడని ఆయనపై తప్పుగా నేరము మోపబడింది.

యేసు తన శిష్యులను సిద్దపరచుట మరియు యెరూషలేములో యూదు నాయుకులతో ప్రతిఘటనకు సంబంధించి మెస్సీయ శ్రమను గూర్చిన మార్కు కథనము మనము చూచాము గనుక, మార్కు 14:1-15:47లో యేసు యొక్క శ్రమ మరియు మరణానుభవమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## అనుభవము

శ్రమ మరియు మరణమును యేసు నిజముగా అనుభవించిన విధానమును గూర్చి చెప్పబడిన వృత్తాంతము ముఖ్యమైన సంఘటనలతో నిండినది: యూదా అప్పగించుట, పేతురు తిరస్కరణ గూర్చి ముందుగా చెప్పుట, గెత్సెమనే తోటలో యేసుతో మెలకువగా ఉండి ప్రార్థించుటలో విఫలమగుట, యేసు పట్టబడుట, రెండు శోధనలు మరియు పేతురు తిరస్కరణ, మరియు చివరిగా యేసు సిలువ మరియు సమాధి.

ఇవి అంధకార, భయంకరమైన అధ్యాయాలు. మానసిక స్థితి దుశ్శకునంగా ఉంది. వారు వైఫల్యముతో నిండారు: యూదు నాయకులు వైఫల్యం, జనసమూహాల వైఫల్యం, యూదుల మరియు రోమీయుల న్యాయ వ్యవస్థల వైఫల్యం, మరియు శిష్యుల వైఫల్యం. హింసించబడుతున్న రోము సంఘానికి వ్రాస్తూ, యెరూషలేములో క్రైస్తవ్యము యొక్క ప్రసవ వేదన రోములోని వేదన అంతటి కంటే కూడా తీవ్రముగా ఉందని మార్కు స్పష్టము చేశాడు.

యేసు అనుభవించిన శ్రమ మరియు మరణమును గూర్చిన మార్కు నివేదన నాలుగు ప్రధాన భాగాలుగా విభాగించబడుతుంది, మరియు మార్కు14:1-11లో భూస్థాపన కొరకైన ఆయన అభిషేకముతో ఆరంభమౌతుంది. ఈ భాగములో, మార్కు కొన్ని ప్రాముఖ్య వివరాలను నివేదించాడు. మొదట, యేసును పట్టుకొని చంపాలని ప్రధాన యాజకులు మరియు ధర్మశాస్త్రోపదేశకులు మార్గాలను వెదకుచున్నారని ఆయన చెప్పాడు. రెండవది, విలువైన అత్తరుతో ఒక స్త్రీ యేసును అభిషేకించింది, మరియు ఆమె ఆయనను భుస్థాపన నిమిత్తము అభిషేకించినదని చెప్తూ ఆయన స్పందించాడు. ఈ విధముగా, ఆయన త్వరగా చంపబడతాడని యేసు సూచించాడు. మూడవది, ఇస్కరియోతు యూదా యేసును ప్రధాన యాజకులకును మరియు శాస్త్రులకును అప్పగించుటకు ప్రణాళిక వేయుట ఆరంభించాడు. యేసు శ్రమ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు మరణమును గూర్చిన కథనములో దీనిని ఒక మలుపుగా మనము చూడవచ్చు. ఆయన మరణము అనిశ్చయమైనది కాదు కాని తటస్థమైన వాస్తవం.

తరువాత, మార్కు 14:12-42లో శిష్యులతో యేసు యొక్క చివరి గడియలను మార్కు నివేదించాడు. మార్కు కథనములోని ఈ భాగము మార్కు 14:12-31లో యేసు మరియు ఆయన శిష్యులు ప్రభురాత్రి భోజనము కొరకు సిద్ధపడుట మరియు తినుటతో ఆరంభమౌతుంది. ఈ భోజన సమయములోనే యేసు క్రైస్తవ ప్రభురాత్రి భోజన నియమమును స్థాపించాడు. ఆయన శ్రమ మరియు మరణము ద్వారా తన శిష్యులకు సహాయముగా కొన్ని చివరి సన్నాహాలను ఇచ్చుటకు ఈ సమయమును ఆయన ఉపయోగించుకున్నాడు. ఉదాహరణకు, ఆయన నుండి వారందరూ దూరమవుతారని ఆయన హెచ్చరించాడు మరియు పేతురు ఆయనను తిరస్కరిస్తాడని ముందే చెప్పాడు.

ప్రభురాత్రి భోజనము తరువాత, మార్కు 14:32-42లో మనము చూచినట్లుగా, ఆ సమూహము గెత్సెమనే తోటకు వెళ్లారు. ఈ వాక్యభాగము ప్రకారం, యేసు చింతాక్రాంతుడయ్యాడు మరియు ప్రాణము మరణమగునంతగా దుఃఖములో మునిగాడు. ఆయన తన సిలువను ఊహించి స్పష్టముగా బహుగా బాధపడ్డాడు.

యేసు శ్రమ మరియు మరణానుభవమును గూర్చిన మార్కు నివేదన యొక్క మూడవ భాగము ఏమనగా మార్కు 14:43-15:15లో యేసు అప్పగించబడుట మరియు తీర్పు తీర్చబడుటను గూర్చిన కథనము. ఈ భాగము మార్కు 14:43-52లో ఆయన శిష్యుడైన ఇస్కరియోతు యూదా యేసును అప్పగించుటతో ఆరంభమౌతుంది. ఇది మార్కు 14:53-65లో యూదు నాయకత్వము యెదుట ఆయన తీర్పుతో కొనసాగుతుంది. తరువాత, మార్కు 14:66-72లో పేతురు యేసును ఎరిగిన మరియు అనుసరించిన విషయాన్ని తిరస్కరించుటను గూర్చిన నివేదనను మనము చదువుతాము. మరియు చివరిగా, మార్కు 15:1-15లో రోమా శతాధిపతియైన పిలాతు యెదుట ఆయన నిలువబడుటను గూర్చి మనము చదువుతాము. ఈ అవమానకరమైన అనుభవాల చివర్లో, యేసు దెబ్బలుతిన్నాడు, మరియు తదుపరి సిలువవేయబడుటకు రోమా బంట్రౌతులకు అప్పగించబడ్డాడు.

యేసు శ్రమ మరియు మరణానుభవమును గూర్చిన మార్కు నివేదన యొక్క నాల్గవ భాగము మార్కు 15:16-47లో యేసు సిలువవేయడుటను గూర్చి వర్ణిస్తుంది. కొట్టబడుటకు, అవమానపరచబడుటకు, మరియు ఒక సాధారణ నేరస్తునిగా సిలువవేయబడుటకు యేసును రోమా సైనికులకు అప్పగించుటతో ఇది ఆరంభమౌతుంది. మానవ దృష్టిలో, ఆయన శ్రమ అఘోరమైనది.

యేసు రోమీయుల చేతుల్లో ఈ కష్టాలను అనుభవించిన వాస్తవము ఈ సంఘటనలను రోమా క్రైస్తవులైన మార్కు వాస్తవిక శ్రోతలతో అనుసంధానం చేస్తుంది. వెంటనే వారు తమ ప్రభువు శ్రమలకు మరియు తమ సొంత శ్రమలకు మధ్య సారుప్యతలను చూసి ఉంటారు, మరియు తమ సొంత కష్టాలను ఎదుర్కొనుటలో ఆయన ధైర్యమును మాదిరిగా తీసుకొని ఉంటారు.

అయితే యేసు శ్రమలలో అత్యంత విషాదకరమైన భాగము ఏమనగా లోక పాపము ఆయనపై మోపబడింది, మరియు ఆయన తండ్రియైన దేవుని ఉగ్రతకు పాత్రుడయ్యాడు. చివరిగా, ఆయన మరణించిన పిదప, సమాధిలో పెట్టబడ్డాడు, మరియు విశ్రాంతి దినముకు ముందు సమయము లేదు కాబట్టి ఆయన శరీరము భుస్థాపనకు సిద్ధపరచబడలేదు.

మెస్సీయ ప్రకటనను, మెస్సీయ శక్తిని, మెస్సీయను గూర్చి అపొస్తలుల యొక్క ధృవీకరణను, మెస్సీయ శ్రమను ఇప్పటివరకు మనము చూశాము గనుక చివరిగా మార్కు 16:1-8లో మెస్సీయ విజయము వైపు మళ్లుటకు సిద్ధముగా ఉన్నాము, అక్కడ మార్కు మన ప్రభువు యొక్క పునరుత్థానమును గూర్చి వివరించాడు.

## మెస్సీయ యొక్క విజయము

ఈ భాగములోని విషయాలను చర్చించుటకు ముందు, 16:8లో మార్కు సువార్త ముగించబడుతుంది అని ఎందుకు చెప్పుచున్నామో వివరించుటకు కొంత విరామం తీసుకోవాలి. మొట్టుకు, మన బైబిళ్ళలో ఎక్కువగా ఈ అధ్యాయములో ఇరవై వచనాలు ఉన్నాయి. అయితే ఈ బైబిళ్ళలో వచనములు 9-20 మార్కు సువార్త యొక్క అత్యంత విశ్వసనీయ ప్రాచీన ప్రతులలో కనిపించవు అనే గమనిక కూడా ఉంది.

మార్కు సువార్త యొక్క ప్రాచీన గ్రీకు ప్రతులలో, మూడు విభిన్న ముగింపులు ఉన్నాయి. ఒక ప్రతుల సమూహము వచనము 8తో ముగుస్తుంది. రెండవది వచనము 20తో ముగుస్తుంది. మరియు మూడవ సమూహములో వచనము 8 తరువాత ద్విావాక్యముల ముగింపు ఉంది.

ఈ ఆధారాలన్నిటి యొక్క జాగ్రత్త అన్వేషణ అనేకమంది పండితులను మార్కు తన సువార్తను 8వ వచనముతో ముగించాడను ముగింపును ఇచ్చుటకు నడిపించింది. అత్యంత ప్రాచీన మరియు ముఖ్యమైన ప్రతుల సాంప్రదాయాలు అతి చిన్న ముగింపు ఉన్నవాటిని వాస్తవికమైనవిగా భావించాయి.

మార్కు "వారు మిక్కిలి భయపడిరి" అను వాక్యముతో ముగించాడను భావనతో లిఖించినవాడు సౌఖ్యముగా లేనందున మిగతా రెండు ముగింపులు అదనముగా చేర్చాడు అని అనేకమంది పండితులు నమ్మారు. కాని ఈ శాస్త్రీయ అసౌఖ్యము నిరర్ధకమైనది. వాస్తవానికి, భయము, భీతి మరియు విస్మయము అను అంశము ఈ సువార్త అంతటనూ వ్యాపించింది. మరియు ఈ కారణము చేత, ఈ ప్రత్యేకమైన సువార్తను ముగించడానికి భయమును ఉద్ఘాటించుట సరైన విధానమే. వాస్తవానికి, మార్కు యొక్క వాస్తవిక శ్రోతల అనుభూతులతో కూడా ఇది సరిపోతుంది. యేసు పునరుత్థానము తరువాత వారు హింసను ఎదుర్కొన్నప్పుడు, యేసు యొక్క ఆరంభ శిష్యులు కూడా భయమును అనుభవించారని తెలుసుకొని వారు ఖచ్చితముగా ఒదార్చబడి ఉంటారు.

ఇప్పుడు మార్కు 16:1-8లో యేసు పునరుత్థానమును గూర్చిన కథనమును చూద్దాము. మార్కు పునరుత్థాన కథనము ఇతర సువార్తల్లోని పునరుత్థాన కథనాలు కంటే చిన్నది, కానీ ఈ సంక్షిప్తత ఈ సువార్త ఆకృతితో పరిపూర్ణ పాత్రగా ఉంది. మీరు జ్ఞాపకము చేసుకోబోతున్నట్లుగా, సువార్తను ఆరంభించిన మెస్సీయ ప్రకటన చిన్నదే, మరియు సువార్త కేంద్రబిందువుగా ఏర్పాటు చేయబడిన మెస్సీయను గూర్చిన అపొస్తలుల యొక్క ధృవీకరణ కూడా చిన్నదే.

మెస్సీయ విజయమును గూర్చిన ఈ భాగము ఆయన మరణము మరియు సమాధి తరువాత మూడవ దినమున ఆయన శరీరముకు సుగంధ ద్రవ్యములు పూయుటకు వచ్చిన స్త్రీలతో ఆరంభమౌతుంది. వారు దేవదూతను కలిశారు, వాని సందేశం స్పష్టంగా మరియు సూటిగా ఉంది. ఆయన పరిచర్యయంతటా ఆయన చెప్పిన రీతిగానే యేసు మరణము జయించి జయముతో తిరిగి లేచాడు. మార్కు 16:6-8లో సువార్త ముగింపును వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> [దూత] "కలవరపడకుడి,". . . ఆయన లేచియున్నాడు! ఇక్కడ లేడు. వారు ఆయనను ఉంచిన స్థలము చూడుడి." వారు బయటకు వచ్చి, విస్మయము నొంది వణకుచు సమాధియొద్దనుండి పారిపోయిరి; వారు భయపడినందున ఎవనితో ఏమియు చెప్పలేదు (మార్కు 16:6-8).

మార్కు కథన సందర్భములో స్త్రీల యొక్క స్పందన సంపూర్ణముగా పూర్వానుమేయమైనది: వారు భయపడిరి. ఈ సువార్తలో దాదాపు ప్రతియొక్కరు కూడా దేవుని యొక్క శక్తివంతమైన ప్రసన్నతకు భయముతో, విస్మముతో మరియు విభ్రాంతితో స్పందించారు.

> ఇది మార్కు యొక్క సభ్యోక్తి. ఆయన పునరుత్థానమును గూర్చి ప్రకటించుమని ఇక్కడ స్త్రీలు ఆజ్ఞాపించబడ్డారు బదులుగా వారు భయపడి ఎవరితో ఏమియు చెప్పలేదు. అయినను, ఇక్కడ మనము రెండు వేల సంవత్సరాల తరువాత దీనిని చదువుతున్నాము మరియు ఇది కథ ముగింపు కాదని మనకు తెలుసు; దేవుని సత్యము గెలచిందని మనకు తెలుసు, కాబట్టి దేవుని ఉద్దేశాలకు మరియు నమ్మకత్వముకు భిన్నముగా మానవ వైఫల్యమును తెలియజేయు లేఖనాల్లో తరచు మనము కనుగొనే పరాజయం ఇది.
>
> డా. ప్లమ్మర్

దేవుని ప్రజలు ఈ జీవితములో బలహీనతను మరియు అవసరతను అనుభవిస్తారు. రోములోని మార్కు వాస్తవానిక శ్రోతల విషయములో కూడా ఇది వాస్తవం, మరియు యుగాలన్నిటిలోని సంఘములో కూడా ఇది వాస్తవముగా ఉంటూనే ఉంది. కాని సువార్త యొక్క సువర్తమానము ఏమనగా దేవుని రాజ్యము వచ్చింది. దేవుని ప్రజల శత్రువులను మెస్సీయ ఓడించాడు — చివరి శత్రువైన మరణమును కూడా. మరియు ఈ కారణముచే, దేవుని ప్రజలు రాజ్య సువార్త యొక్క శత్రువులను ధైర్యముగా ఎదుర్కొంటారు. జయము మనదే.

మార్కు సువార్త యొక్క నేపథ్యము, ఆకృతి మరియు విషయసూచికను పరిగణించాము గనుక, కొన్ని ముఖ్య అంశాలను చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## ముఖ్య అంశాలు

మెస్సీయ లేదా క్రీస్తుగా యేసు యొక్క గుర్తింపు నిస్సందేహముగా మార్కు తన సువార్తలో సంభాషించిన అత్యంత ప్రాముఖ్యమైన అంశము. యేసు వారి పాపముల నుండి వారిని రక్షించుటకై వచ్చాడను విషయమును తన పాఠకులు తెలుసుకున్నారను నిశ్చయతను కలిగియుండాలని మార్కు ఆశించాడు. యేసు మరణమును జయించిన రాజు. ఆయన శక్తివంతుడు, భయంకరుడు, అనిరోధనీయమైనవాడు, మరియు మహిమాన్వితుడు. దేవుని రాజ్యమును భువికి తెచ్చుట ద్వారా

వారిని విడిపించుటకు వచ్చిన విమోచకుడు ఆయన. వారు ఆయనను ఇక చూడలేరను వాస్తవమున్ననూ, ఆయన ఇంకను నియంత్రిస్తున్నాడు, మరియు ఆయన ఆరంభించిన రక్షణను సంపూర్ణము చేయడానికి తిరిగివస్తానని వాగ్దానం చేశాడు.

ఈ పాఠములో మన ఉద్దేశాల కొరకు, యేసు మెస్సీయత్వము అను అంశమును రెండు భాగాలుగా విభజించుదాము. మొదట, యేసును శ్రమనొందిన మెస్సీయ సేవకునిగా మనము పరిగణించుదము. మరియు రెండవది, జయించుచున్న మెస్సీయ రాజుగా ఆయన గుర్తింపును మనము చూద్దాము. శ్రమనొందుచున్న సేవకునిగా యేసు పాత్రతో ఆరంభించుదము.

## శ్రమనొందుచున్న సేవకుడు

యేసు శ్రమనొందుచున్న సేవకుడు అను విషయముపై మన చర్చ మూడు భాగాలుగా విభజించబడింది. మొదట, మెస్సీయను గూర్చిన కొన్ని యూదుల అంచనాలను మనము ప్రస్తావించుదము. రెండవది, శ్రమనొందుచున్న సేవకునిగా యేసు యొక్క పరిచర్యను సంకుచితముగా ఎత్తి చూపుదాము. మరియు మూడవది, యేసు మెస్సీయతత్వమును గూర్చిన ఈ అంశము యెడల తన పాఠకుల నుండి మార్కు ఆశించుచున్న సరైన స్పందనను గూర్చి మనము మాట్లాడుదాము. మెస్సీయను గూర్చి యేసు దినములలో సహజముగా ఉన్న యూదుల అంచనాలను మొదటిగా చూద్దాము.

### యూదు అంచనాలు

క్రీస్తు కాలముకు కొన్ని వందల సంవత్సరాల క్రితం, ఇశ్రాయేలీయుల్లో చాలామంది వాగ్దాన దేశము వెలుపల నివసించారు. దేశములో మిగిలియున్న వారు అన్య పాలకుల దౌర్జన్యములో బాధపడ్డారు. మొదట బబులోనీయులు, మాదీయులు మరియు పారసీకులు, తదుపరి గ్రేకులు, మరియు చివరిగా రోమీయులు. దేవుడు తుదకు రాజ్యమును పునరుద్ధరించు మెస్సీయ విమోచకుని పంపుతాడని పాత నిబంధన ప్రవచనాలను ఉద్ఘాటించునట్లు ఈ సుదీర్ఘ శ్రమ చరిత్ర యూదు వేదాంతులను నడిపించింది.

యూదు మెస్సీయతత్వ ఆశలు వివిధ రూపములను దాల్చాయి. ఉదాహరణకు, రోమా అధికారులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుట ద్వారా మెస్సీయ యుగములోనికి ప్రవేశించాలని దేవుడు కోరాడని జిలేతులు విశ్వసించారు. దేవుడు ఆయన శత్రువులను నాశనము చేసి మరియు ప్రజలను విడిపించుటకు అతీంద్రియంగా జోక్యం చేసుకుంటాడని వివిధ అపొకలిప్టిక్ సమూహాలు నమ్మారు. ఇశ్రాయేలు ధర్మశాస్త్రమును గైకొననంతవరకు కూడా దేవుడు జోక్యం చేసుకోడను విశ్వసించు పరిసయ్యుల వంటి నామిస్టు కూడా ఉన్నారు. కాబట్టి, యేసు దినాల్లో, చాలామంది ప్రజలు తమ మెస్సీయ రాకకై వేచిచూశారు.

ఆయన దీనమైన, శ్రమనొందుచున్న సేవకునిగా వచ్చాడు. యూదు మెస్సీయ నిరీక్షణ శతాబ్దాల క్రితం దావీదు పాలించిన రాజ్యముకు సారూప్యముగా ఉండు మెస్సీయ పరిపాలన ఆధ్వర్యంలో భూమిపై రాజకీయ రాజ్యము కొరకు ఎదురు చూసింది. కాని యేసు భూమిపై ఆయన పరిచర్య కాలములో ఇవ్విధమైన రాజ్యమును స్థాపించుటకు ప్రయత్నించ లేదు. ఇందునుబట్టి చాలామంది ఆయనను మెస్సీయగా అంగీకరించలేదు.

ఆసక్తికరంగా, శ్రమ నొందుచున్న సేవకునిగా మెస్సీయను గూర్చిన ఆలోచన క్రొత్తదేమి కాదు. పాత నిబంధన ప్రవక్తయైన యెషయా, ప్రత్యేకముగా యెషయా 53లో, మెస్సీయకు ఈ పాత్రను సూచించాడు, మరియు క్రొత్త నిబంధన తరచూ దీనిని యేసుకు అనువర్తిస్తుంది. యేసు శ్రమనొందకపోతే మరియు పరిచారము చేయకపోతే, మెస్సీయగా పాత నిబంధన కోరిన వాటిని నెరవేర్చేవాడు కాదని కూడా మనము చెప్పవచ్చు. గనుక, ఆయనను క్రీస్తుగా అనర్హునిగా చేయక, యేసు శ్రమానుభవ పరిచర్య ఆయనే నిజముగా క్రీస్తు అని రుజువు చేసింది. అయితే యేసు జీవితకాలములో కేవలము కొద్దిమంది మాత్రమే పాత నిబంధన అంశమును గ్రహించారు. మెస్సీయను గూర్చిన సమకాలీన యూదు అంచనాలకు చాలామంది కట్టుబడియున్నందున ఆయన వచ్చినప్పుడు వారాయనను గుర్తించలేదు.

> స్పష్టముగా పాత నిబంధన గ్రంథములో మెస్సీయ అను అంశము చాలా ప్రాముఖ్యమైనది. మెస్సీయ అభిషేకించబడినవాడు, అభిషేకించబడిన రాజు. వాస్తవానికి ఇశ్రాయేలు విధేయత చూపి మానవ రాజును ఆశించకుండా ఉండినట్లైతే, క్రీస్తు ఎలా వచ్చేవాడని ఆశ్చర్యపడడం ఆసక్తికరం? కాని వారు ఆ విధముగా చేశారు. కాబట్టి తమ ప్రజలను పట్టించుకొనని, ప్రపంచములో దేవుని న్యాయమును స్థాపించని, స్వార్థపరులైన ఈ "అభిషేకించబడినవారి" పరంపర ఉంది. కాబట్టి పాత నిబంధన గ్రంథములో ఇలాంటి ఆశ ఒకటి ఆవిర్భవించినది. "ఓహ్, మెస్సీయ ఉండవలసిన తీరులో ఉన్నటువంటి మెస్సీయను మనము కలిగియుండలేమా?" మరియు రాబోయే మెస్సీయ యొక్క ఈ చిత్రము ఉన్నది, కాని ప్రత్యేకముగా యెషయా గ్రంథములో రానున్న మెస్సీయకు మరియు పరిశుద్ధాత్మకు మధ్య ఒక మనోహరమైన సంబంధము ఉంది. కావున పాత నిబంధన ప్రజలు కేవలము మెస్సీయ కొరకు మాత్రమే ఎదురుచూచుట లేదుగాని, ధర్మశాస్త్రముకు విధేయత చూపుటలో తమకు సహాయము చేయు పరిశుద్ధాత్మ రాకకై వారు ఎదురుచూస్తున్నారు. కాబట్టి యెషయా, ప్రత్యేకముగా, మెస్సీయ మరియు ఆత్మకు మధ్య సంబంధము చిత్రీకరించిన విధానములను చూడడం ఆసక్తికరం. ఆయన ఆత్మతో నింపబడతాడు; ఆయన ఆత్మ చేత అభిషేకించబడతాడు. ఆయన ఆత్మ ద్వారా మాట్లాడువాడు. కాబట్టి, "యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి" అని పునరుత్థానుడైన యేసు అపొస్తలులతో పలికిన మాటలకు వారు ఆశ్చర్యపడలేదు. ఇది ఈ విధంగా ఉంది, "ఓహ్, చివరిగా మెస్సీయ చెబుతాడని మనము ఆశించిన మాటలను మెస్సీయ చెప్పాడు: 'నేను' పరిశుద్ధాత్మని అందుబాటులో ఉంచుతాను." వారు చేయలేనిది ఏమిటంటే దేవుని న్యాయ యుగము మరియు ఆత్మ యుగములో మెస్సీయగా ఉండుటకు చెల్లించవలసిన మూల్యమును గ్రహించలేకపోయారు. యెషయా 53ను యెషయా 11తో వారు కలపలేదు. న్యాయము మరియు సమాధానమను రాజ్యమును మరియు ఆత్మ జీవితమును తీసుకురావాలంటే మెస్సీయ మరణించాలను వాస్తవమును వారు అనుసంధానం చేయలేదు.

డా. జాన్ ఆస్వాల్ట్

ఈ యూదు అంచనాలను దృష్టిలో ఉంచుకొని, శ్రమనొందుచున్న సేవకునిగా యేసు పరిచర్యను దృష్టించుదము.

## యేసు పరిచర్య

యేసు మరణించుట ద్వారా జయించాడు కాబట్టి ఆయన ఆశ్చర్యకరుడైన మెస్సీయ. సువార్త ఆరంభములో, తుదకు ఆయనను సిలువకు నడిపించిన వివాదములను మార్కు నివేదించాడు. మరియు సువార్తలోని రెండవ సగభాగములో మొదటగా యేసు యొక్క రాబోయే శ్రమ మరియు మరణమును గూర్చిన అంశము ఎక్కువగా కనిపిస్తుంది, మరియు తదుపరి ఆయన యొక్క శ్రమ మరియు మరణము ఉంటుంది.

యేసు శ్రమను గూర్చిన ఉద్ఘాటనకు సమాంతరముగా ఆయన పరిచర్యను గూర్చిన ఉద్ఘాటన ఉంది. అనేక మంది ప్రజలను ఆయన స్వస్థపరచాడు మరియు వారికి పరిచర్య చేశాడు. పాపులను విమోచించుటకు ఆయన తన జీవితమును క్రమధనముగా చెల్లించాడు. దేవుని ప్రజల ప్రయోజనము కొరకై ప్రతి మలుపులోనూ దేవుని చిత్తమునకు తలవంచాడు.

శ్రమ మరియు పరిచర్య అను ఈ అంశాలను మార్కు శక్తివంతముగా కలిపిన ఒక వాక్యభాగము ఏదనగా మార్కు 10:35-45. ఈ వాక్యభాగములో, యేసు రాజ్యములో యాకోబు మరియు యోహాను అనువారు ఘనమైన స్థానముల కొరకు యేసును అడిగారు. మహిమను పొందుకోవాలనిన అభిలాషను బట్టి ఇతర పదిమంది శిష్యులు కోపపడిరి. కాని యేసు పండ్రెండుగురిని గద్దించాడు. పరిచర్య చేయు జీవితమును కోరాడు, మరియు ఆయన సొంత జీవితమును మాదిరిగా ఇచ్చాడు.

> సేవా దృక్పథము గల నాయకత్వము నాయకుడు పరిచర్యలో చురుకుగా పాలుపొందాలని మరియు పౌలు చెప్పినట్లుగా, ఇతరులకు సహాయము చేయుటలో, ఇతురులకు మద్దతిచ్చుటలో, ఇతరులను సిద్ధపరచుటలో తమను తాము దారపోయాలని కోరుతుంది. కాబట్టి నాయకుడు కేవలము వెళ్లండి మరియు చెయ్యండి అను ఆజ్ఞను మాత్రమే ఇవ్వడు -- అవును, ఆజ్ఞ ఇవ్వబడింది, కాని లక్ష్యాలను మరియు ఉద్దేశాలను నెరవేర్చు మార్గములో నాయకుడు నడుస్తాడు. పని చేయుటను గూర్చి పౌలు చెప్పిన విషయములను ఇది నాకు జ్ఞాపకం చేస్తుంది. ఆ విషయములో ఆయన తన సహచరులందరి కంటే ఎక్కువగా శ్రమించాడని అతడు చెప్పాడు. కాబట్టి సేవా దృక్పథము కలిగిన సేవకునిగా ఉండుట, ప్రజల దగ్గరకి దిగి వచ్చుట మరియు భారము మోయుట మరియు దానిని విమోచనా దృక్పథముతో మోయుట అనగా ఏమిటో అది మనకు తెలియజేస్తుంది.

రెవ. ల్యారీ కాక్రెల్

మార్కు 10:45లో ఈ విధమైన నాయకత్వమును గూర్చి యేసు వివరణను వినండి:

> మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను (మార్కు 10:45).

నాయకత్వము అనునది దేవునికి మరియు నడిపించబడు వారికి సేవ చేసే రూపము అని యేసు స్పష్టము చేశాడు. నాయకత్వము ఖ్యాతిని పొందుకొనుటకు ఒక అవకాశం కాదు. కాని విరుద్ధంగా, ఇది చాలా సార్లు నాయకులు శ్రమనొందుటకు దారితీస్తుంది. వాస్తవానికి, ఇతరులకు సేవచేయు ఆయన పరిచర్య చివరకు మరణానికి నడిపిస్తుందని యేసుకు తెలుసు. కాని ఇది ఆయన హత్తుకొనిన పరిచర్య. ఆయన శిష్యులను కూడా దీనిని హత్తుకొనమని ఆయన ఆజ్ఞాపించాడు.

> మంచిది, మార్కు సువార్తలో, పాత నిబంధనలో ప్రవచించబడిన శ్రమనొందు సేవకుడు యేసు అను సందేశము మనకు చేరినదా లేదా అని తెలుసుకొనుటలో మార్కు ప్రత్యేక శ్రద్ధ కలిగియున్నాడు. సువార్త మొదటి సగభాగములో రాజుగా యేసు పాత్ర ఎక్కువగా ఉద్ఘాటించబడింది, మరియు రెండవ సగభాగములో యేసు యొక్క శ్రమ మరియు మరణమును గూర్చి చెప్పబడింది. మరియు ఇక్కడ బహుశా ముఖ్య వచనము ఏమనగా మార్కు 10:45, "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను." ఆ విధమైన సేవకులుగా ఉండాలని శిష్యులను ప్రోత్సహించిన ఆ ప్రత్యేక వచనము, మన సొంత హక్కులను అభ్యసించక సువార్త పురోభివృద్ధి కొరకు మరియు రాజ్య విస్తరణ కొరకు నిజముగా వాటిని ప్రక్కన పెట్టునట్లు యేసును మనకు మాదిరిగా చూపించిన సందర్భములో వస్తుంది. మరియు శిష్యులు ఆశించిన రీతిగా పరలోకములో మనము ఉత్తమ స్థానముల కొరకు ఎలా చూడకుండా ఉండాలో, అది మనపై ప్రభుత్వము చేయునట్లుగా మనము ఎలా అనుమతించకుండా ఉండాలో ముఖ్యముగా మార్కు మనకు ఒక మాదిరి ఇచ్చాడు. కానీ బదులుగా, ఇతరుల కొరకు తన్నుతాను అప్పగించుకొనిన క్రీస్తు మాదిరిని మనము అనుసరిస్తాము, మరియు మనము అనుసరించే మాదిరి అదే.
>
> డా. సైమన్ వైబర్ట్

> యేసు ఆజ్ఞాపించిన ఇవ్విధమైన సేవా దృక్పథము గల నాయకత్వము ఎలా ఉంటుందో అని మనము ఆలోచన చేసినట్లైతే, ఆ విధమైన నాయకత్వమును యేసు ఎలా ప్రదర్శించాడో సువార్తల్లో మనము చూడవచ్చును. యేసు అనేకమంది ప్రజలను మరియు వారి అవసరతలను ఎదుర్కొన్నప్పుడు, ఆయన మొట్టమొదటిగా చాలా చాలా జాగ్రతగా ఆలకించాడు. వారెక్కడ ఉన్నారో అక్కడే

> వారిని కలిశాడు. వారి జీవితపు భౌతిక, భావోద్వేగ అవసరాలపై శ్రద్ధ చూపాడు; వారి మాటల్లోనే కాక వారి మౌనములో కూడా ఏమి దాగి ఉందో ఆలకించడానికి జాగ్రత్తగా విన్నాడు. మరియు ఉదాహరణకు యేండ్ల తరబడి దయ్యములు పట్టి తన్నుతాను గాయపరచుకొనుచున్న కుమారుని కలిగిన ఇక నిరాశ మాత్రమే మిగిలియున్నదని భావించిన తండ్రిని గూర్చి మార్కు సువార్తలో మనము చూడవచ్చు. "నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుమని" ఆయన చెప్పాడు. ఆయనను గద్దించక, యేసు ఆయనకు స్పందించి, తన కుమారుని స్వస్థపరచాడు. తరువాత సువార్త యొక్క విక్షేపమార్గం మనము చూస్తాము, యేసు ఎక్కడికి వెళ్తున్నాడు? యేసు తన అనుచరుల పాపముల కొరకు వెల చెల్లించునట్లుగా తన ప్రాణము పెట్టుటకై యెరూషలేము వెళ్లుచున్నాడు. ఆ దినములలోని సంస్కృతి ప్రకారంగా తనకు ఏ విధమైన మహిమనైనా ప్రక్కనపెట్టు త్యాగ పూరితమైన ప్రేమను గూర్చిన ఈ వ్యక్తీకరణ మరియు తదుపరి తన అనుచరుల కొరకు ప్రాణమును పెట్టుటకు పురికొల్పుతుంది. కాబట్టి సువార్తలో యేసు ప్రదర్శించిన పద్ధతి ఇదే, ఆయన శ్రద్ధ చూపిన విధానము మరియు ఆయన ఎదుర్కొన్న ప్రజలకు చెవి యొగ్గు విధానము ఇదే, మరియు తరువాత ఆయన ఎక్కడికి వెళ్లాడు, తన ప్రాణమును పెట్టడానికి యెరూషలేము వెళ్లాడు. ఇది సేవా దృక్పథము కలిగిన నాయకత్వము.
>
> డా. గ్రెగ్ పెర్రీ

యూదు అంచనాలను మరియు యేసు పరిచర్యను మనస్సులో ఉంచుకొని, క్రీస్తుగా యేసు గుర్తింపు యొక్క ఈ కోణము యెడల మార్కు తన పాఠకుల నుండి ఆశించిన ప్రతిస్పందనను చూద్దాము.

## సరైన స్పందన

తన అనుచరులు శ్రమనొందుతారు అని యేసు బోధించాడు. సమాజములో వారు వ్యతిరేకతను ఎదుర్కొంటారు. వారు తమ కుటుంబాలతో విభేదాలు కలిగియుంటారు. దయ్యపు శక్తుల ద్వారా వారు శోధించబడతారు మరియు వేధించబడతారు. వారు హింసించబడతారు, మరియు కొందరు చంపబడతారు కూడా. అయినను ఆయన వారి నుండి నిజాయితీ మరియు స్థిరత్వమును కోరుతున్నాడు. మార్కు 12:30లో యేసు ఈ ఆలోచనను ఎలా సంగ్రహించాడో చూడండి:

> నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను (మార్కు 12:30).

ఇక్కడ, దేవుడు తన ప్రజల జీవితాలపై కలిగియున్న సంపూర్ణ ఉద్దేశాలను నొక్కి చెప్పడానికి యేసు ద్వితీయోపదేశకాండము 6:5ని ఉల్లేఖించాడు. మన మనుగడ మరియు జీవితము యొక్క ప్రతి విషయములోనూ పరిపూర్ణముగా దేవునికి సమర్పించుకోవాలి.

యేసును అనుసరించుటలో త్యాగము మరియు శ్రమ ఉంటాయి. అయినను పరిపూర్ణముగా ఆయనకు సమర్పించుకోవాలని, మరియు ఆయన రాజ్యము కొరకు లోకము తృణీకరించిన మార్గాల్లో జీవించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరుతున్నాడు.

ఒక ఉదాహరణగా, మార్కు 10:17-31లో ధనికుడైన యౌవనస్థుడి కథను గమనించండి. నిత్యజీవము పొందుటకు తానేమి చేయవలెనని అతడు యేసును అడిగాడు, మరియు తాను కలిగినవాటన్నిటిని అమ్మి బీదలకిమ్మని యేసు అతనికి చెప్పాడు. అయితే యేసు కోరినవి ధనవంతుడైన యౌవనస్థుడు చేయగలిగిన దానికంటే గొప్పవి, గనుక అతడు వ్యసనపడుచు వెళ్లిపోయాడు. ఇది వారిని ఆశ్చర్యపరచకూడదని యేసు తన శిష్యులకు చెప్పాడు ఎందుకంటే "ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకంటె ఒంటె సూదిబెజ్జములో దూరుట సులభము." తన శిష్యుల కుటుంబమును, గృహాలను మరియు కలిగినవాటిని విడిచిపెట్టాలని ఆయన వారికి బోధించుట కొనసాగించాడు. వారు హింసించబడుటకు ఇష్టపడాలి. వారాయన కొరకు బలవ్వడానికి కూడా ఇష్టపడాలి. మార్కు 8:34-35లో యేసు చెప్పినట్లుగా:

> నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువయెత్తి కొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తమును సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని రక్షించుకొనును (మార్కు 8:34-35).

ఒక విధముగా లేదా మరొక విధముగా, ప్రతి క్రైస్తవునికి సిలువ అనేది ఉంది. రక్షణ యొక్క ఆశీర్వాదము మరియు మహిమ కొరకు త్యాగము చేయుట యోగ్యమైన పనే.

> ఒక ప్రక్క, సిలువనెత్తుకొనుమని యేసు చెప్పాడు, కాని పేతురు తన చేతులను గమనించి ఒక ఖడ్గమును చూచిన క్షణాలు పేతురు జీవితములో ఉన్నాయి. ఆయన ప్రధాన యాజకుని చెవి తెగనరికాడు. చూడండి, శతాబ్దాలుగా సంఘములో ఇదొక సందేహముగా మిగిలిపోయింది, ఖడ్గమా లేక సిలువా? మనము మానవ చాతుర్యం లేక మానవ పద్ధతులు లేక మానవ జ్ఞానము అనుసరించాలా? లేక మనలను మనము ఉపేక్షించుకొని యేసును వెంబడిస్తూ స్వయమును-చంపుకోవాలా? ఆ మహిమ, ఆయన కుమారుని ద్వారా దేవుడు అనుగ్రహించు మహిమ, యేసు మార్గమును అనుసరించుట ద్వారా, సిలువ ద్వారానే కనుగొనబడుతుంది అని యేసు స్పష్టపరచాడు. కాబట్టి మనము ఎలా, ఎక్కడ రాజీపడాలనేది కాదు ప్రశ్న, కాని వాస్తవానికి, మనము యేసును అనుసరిస్తామా? అనునది ప్రశ్న. మరియు ప్రజలు ఆ ఉద్దేశముకు కట్టుబడినప్పుడు, యేసు మార్గము సిలువ మార్గము అని వారు అర్థము చేసుకున్నప్పుడు, మరియు ఆయనను అనుసరించుట అనగా తన్నుతాను ఉపేక్షించుకొని ఆయన కొరకు జీవించుట అని అర్థము చేసుకున్నప్పుడు, రాజీపడుట మరియు రాజీపడకపోవుట, ఐక్యత మరియు అనైక్యత అను ఈ ప్రశ్నలు, క్రైస్తవ జీవితము

> యొక్క సిలువ-ఆకృతి స్వభావముపై మనము దృష్టి పెట్టినంతవరకు కూడా ఈ విషయాలు దానంతట అవే పరిష్కరించబడతాయి.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

శిష్యరికమనేది కష్టమైన మార్గము. వాస్తవానికి, యేసు ఆలోచన ప్రకారంగా, దేవుని రాజ్యములో ప్రవేశించుటకు మన సొంత శక్తిపై ఆధారపడినప్పుడు నిజానికి అది అసాధ్యమౌతుంది. మార్కు 10:27లో యేసు తన శిష్యులను ప్రోత్సహించిన విధానమును వినండి:

> ఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి అసాధ్యము కాదు; దేవునికి సమస్తమును సాధ్యమే అనెను (మార్కు 10:27).

యేసు కోరిన రీతిగా ఆయనకు తీవ్రమైన విధేయత చూపు శక్తి మనకు లేదు. కాని దేవునికి సాధ్యమే. మనము ఆయన రాజ్యములో ప్రవేశించుటకు మనలో ఉన్న ఆ శక్తిని ఆయన ఉపయోగిస్తాడు.

> ఆత్మ శక్తి లేకుండా క్రీస్తులో ఎదుగుటకు ప్రయత్నించుట, పవిత్రపరచబడుట, పరిశుద్ధత మరియు నీతిలో ఎదుగట అనునది మనము చేయు ఒక చెడ్డ పనియైయున్నది. అది దేవునికి ఇష్టము కాదు, మరియు అది మనలను పవిత్రపరచడానికి మనలను రక్షించిన దేవునిపై ఆధారపడుటగా లేదు. కాబట్టి ఆత్మ కార్యము, ఆత్మ శక్తి, మన జీవితాల్లో నుండి వచ్చు ఏ సత్క్రియకైనా, మన జీవితాల్లో ఏ అభివృద్ధికైనా ఖచ్చితముగా అవసరం. అద్భుతమైన విషయం ఏమిటంటే, యేసు తన మానవత్వంలో మనకు మాదిరిగా ఉన్నట్లు, ఖచ్చితముగా ఆయన జీవితములో మనము చూసేది అదే. పరిశుద్ధాత్ముడు వచ్చి క్రీస్తు జీవితములో పనిచేశాడు, శక్తినిచ్చాడు, అధికారమిచ్చాడు మరియు నడిపించాడు, ఆయన పరిచర్య ఆరంభములో బాప్తిస్మము సమయములో ఆయనను అభిషేకించాడు, దానికంటే ముందు, కన్యక గర్భం తెరువగా దేవుడు మానవునిగా జన్మించాడు. శోధించబడునట్లు ఆత్మ ఆయనను అరణ్యములోకి నడిపించుటను మనము చూస్తాము. ఆత్మ వచ్చి ఆయనకు పరిచారము చేసెను. ఆత్మ క్రీస్తు జీవితములో బలపరచు పని చేస్తాడు. కాబట్టి, క్రీస్తు అనుచరుల్లో కూడా అది ఖచ్చితముగా సాధికారిక పనియే.
>
> డా. కే. ఎరిక్ థోయెన్స్

రోములోని తన వాస్తవిక శ్రోతలు తమ శ్రమ మరియు హింసను నిజమైన క్రీస్తు అనుచరులనుటకు సూచనగా భావించాలని మార్కు ఆశించాడు. ఆయన రాజ్యము కొరకైన యేసు ప్రణాళికలో ఇది ఒక భాగము. మరియు ఈ వాస్తవము ద్వారా తన పాఠకులు ప్రోత్సహించబడాలని మార్కు ఆశించాడు. యేసును బలపరచినట్లే దేవుడు వారి కష్టాల్లో కూడా వారిని బలపరుస్తాడను

నిశ్చయతను వారు కలిగియుండాలని ఆయన ఆశించాడు, తద్వారా వారు తమ శ్రమలను ధైర్యముతో మరియు నిరీక్షణతో ఎదుర్కొంటారు.

యేసు ఇంకను తన రాజ్యమును నిదానముగా తెస్తున్నాడు; ఆ ముగింపుకై తన ప్రజల యొక్క శ్రమను ఆయన ఇంకను ఉపయోగిస్తున్నాడు; మరియు సహించుటకు ఆయన ఇంకను మనలను బలపరుస్తున్నాడు. యేసు మరియు ఆయన రాజ్యము కొరకు శ్రమపొందుట మనలను నిరుత్సాహపరచకూడదు; అది మనలను ఆదరించాలి మరియు ప్రేరేపించాలి. మనము ఆయన సేవకులము గనుక శ్రమపడుతున్నాము. మరియు ఒక దినమున మన శ్రమలు మనము ఊహించనంత ఆశీర్వాదములు — మనము ఎదుర్కొనిన కష్టాల కంటే ఎక్కువ ఆశీర్వాదాలు — మనకు ఇవ్వబడతాయను నిశ్చయత మనకుంది.

యేసు యొక్క గుర్తింపును గూర్చి మనము పరిగణించు రెండవ విషయముగా దేవుని రాజ్యమును భువికి తెచ్చే జయించు రాజుగా ఆయన పాత్ర గమనించుదము.

## జయించుచున్న రాజు

మెస్సీయ దావీదు వంశపువాడని, దావీదు సింహాసనమును పునరుద్ధరించి, చిరకాలము ఇశ్రాయేలును పాలించుట ఆయన బాధ్యతయని పాత నిబంధన స్పష్టము చేసింది. కీర్తనలు 89, 110 మరియు 132లో ఇవి ప్రవచించబడుట మరియు మార్కు 12:35లో ధృవీకరించబడుట మనము చూస్తాము. కాబట్టి, యేసు క్రీస్తుగా లేదా మెస్సీయగా గుర్తించబడిన ప్రతిచోట, ఆయన రాజరిక స్థాయి ధృవీకరించబడింది. ఉదాహరణకు, ఇందుమూలముగానే మార్కు 10:47-48లో ఆయన "దావీదు కుమారుడు"గా పిలువబడ్డాడు. మార్కు 14:61-62లో ఆయన మహాసభ యెదుట విచారణ చేయబడినప్పుడు, మరియు మార్కు 15:2లో ఆయనను పేతురు విచారణ చేసినప్పుడు యేసు తానే మెస్సీయ రాజని ప్రకటించాడు.

మార్కు ఉద్ఘాటించిన జయించుచున్న రాజుగా యేసు పాత్రను మూడు కోణాల్లో చూద్దాము. యేసు తన రాజ్యమును ప్రకటించిన వాస్తవమును మనము పరిశీలించుదము. ఆయన తన శక్తి మరియు అధికారమును చూపించిన విధమును చూద్దాము. మరియు ఆయన తన శత్రువులను జయించిన విషయాన్ని గమనిద్దాము. యేసు తన రాజ్యమును ప్రకటించిన సత్యముతో ఆరంభించుదము.

### ప్రకటించబడిన రాజ్యము

మార్కు 1:14-15లో యేసు సువార్త పరిచర్యను మార్కు సంగ్రహించిన విధమును జ్ఞాపకం చేసుకొనండి, అక్కడ అయన ఈ సమాచారం ఇచ్చాడు:

> యోహాను చెరపట్టబడిన తరువాత "యేసు కాలము సంపూర్ణమైయున్నది," "దేవునిరాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను!" (మార్కు 1:14-15).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు ప్రకటించు పరిచర్య యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా దేవుని రాజ్యము సమీపించియున్నది, మరియు మారుమనస్సు పొంది నమ్మినవారికి దాని యొక్క ఆశీర్వాదాలు ఇవ్వబడతాయి అను సువార్తను లేదా సువార్తమానమును ప్రకటించుట.

దాని యొక్క రహస్యములను తన శిష్యులకు బోధించుట ద్వార కూడా యేసు రాజ్యమును ప్రకటించాడు. వాస్తవానికి, ఇందుమూలముగానే ఆయన తరచు ఉపమానములలో – నియమించబడని వారికి అవి మర్మముగా ఉంచబడియుండగా నియమించబడిన వారికి రాజ్య రహస్యములను – ప్రత్యక్షపరచుటకు బోధించాడు. మార్కు 4:11-12లో యేసు తన శిష్యులకు ఏమి చెప్పాడో వినండి:

> అందుకాయన దేవుని రాజ్య మర్మము (తెలిసికొనుట) మీకు అనుగ్రహింపబడియున్నది గాని వెలుపలనుండువారు ఒకవేళ దేవునివైపు తిరిగి పాప క్షమాపణ పొందుదురని, "వారు చూచుటకైతే చూచియు కనుగొనకను, వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుట కును అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్న వని వారితో చెప్పెను!" (మార్కు 4:11-12).

మరియు వాస్తవానికి, యేసు తరచు దేవుని రాజ్యమును గూర్చి వివరించాడు. ఉదాహరణకు, మార్కు 10లో పిల్లలువలె, సులభముగా దేవుని రాజ్యములో ప్రవేశించువారిని ఆయన గుర్తించాడు, మరియు ధనవంతునివలె, గొప్ప కష్టముతో ప్రవేశించువారిని గుర్తించాడు.

జయించుచున్న రాజుగా యేసు పాత్రలో మనము గమనించు రెండవ కోణము ఏమనగా దేవుని యొక్క భూరాజ్య అధిపతిగా ఆయన శక్తి మరియు అధికారమును చూపించుట.

## ప్రదర్శించబడిన శక్తి మరియు అధికారము

యేసు తన యొక్క రాజ్య శక్తి మరియు అధికారమును ప్రధమంగా అద్భుతకార్యాల ద్వారా ప్రదర్శించాడు. ఉదాహరణకు, సృష్టి ఆయన ఆజ్ఞలను గైకొనినట్లు మార్కు 4:41 చెప్తుంది. మరియు మార్కు 1:24, 3:11, మరియు 5:7లో మనము చూచినట్లుగా దయ్యములు తరచు ఆయనను దేవుని కుమారునిగా గుర్తించాయి. ప్రకృతి మరియు దయ్యములపై ఆయన చిత్తమును నెరవేర్చుటలో యేసు సామర్థ్యము దేవుని రాజ్యమును భువికి తెచ్చుటకు ఆయన వచ్చాడని బలముగా రుజువు చేస్తుంది. స్వస్థత కార్యముల విషయములో కూడా ఇది వాస్తవము. రాజ్య ఆశీర్వాదములలో జీవము మరియు మరణము కూడా ఉన్నాయి. కాబట్టి, యేసు ప్రజలను స్వస్థపరచినప్పుడు, ఆయన ఆధిక్యత ప్రకారం, ఆయన వారికి రాజ్య ఆశీర్వాదములను పంచిపెడుతున్నాడు.

> బహుశా కనీసం మూడు కారణములను బట్టి యేసు అద్భుతకార్యములు చేశాడు: ఒకటి ఆయన తన కనికరమును చూపించడానికి, అనగా బాధపడుతున్న ప్రజల యెడల దేవుని కనికరము. కాబట్టి ఆయన ప్రజలను స్వస్థపరుస్తున్నాడు, ఎందుకంటే ఆయన వారి యెడల కనికరపడెను, వారిపై జాలిపడెను. ఆయన వారి అవసరాలను తీర్చాలనుకుంటున్నాడు, కాని అలా చేయుటలో, ఆయన ఎవరోనన్న సత్యమును కూడా ఆయన చూపిస్తున్నాడు, ఆయనే మెస్సీయ మరియు రాజ్య రక్షణ తెచ్చువాడని చూపిస్తున్నాడు. కాబట్టి అద్భుతాలు కేవలము

ఆయన దేవుడు అని మాత్రమే సూచించుటలేదు గాని ఆయన గుర్తింపుకు సంకేతాలుగా ఉన్నాయి, కాబట్టి తానే మెస్సీయయని సూచిస్తూ ఆయన వీటిని చేయగలడు. మరియు మూడవ లక్షణము ఏమనగా మెస్సీయతత్వ రక్షణ వచ్చిందని అద్భుతాలు సూచిస్తున్నాయి. దేవుడు వాగ్దానము చేసిన యుగము చరిత్రగా మారింది మరియు రోగములకు దారితీసే శాపముతిరిగి వచ్చింది గనుక ఆయన ప్రజలను స్వస్థపరుస్తున్నాడు. ఆహారము మరియు పానీయముపై పరిమితులు ఉన్నాయి, గనుక ఆయన ఆహారము మరియు సమృద్ధి ద్రాక్షారసమును ఇస్తున్నాడు మరియు ఆయన మెస్సీయ కాబట్టి, దీనిని మన జీవితాలలోనికి తీసుకురావడం ఆయన పనియై ఉంది కాబట్టి అద్భుతాలు చరిత్రలో దేవుని యొక్క మార్పులను తెస్తున్నాయి.

డా. జాన్ మెక్కిన్లే

అద్భుతాలను చేయుటయేగాక, యేసు తన యొక్క శక్తిని మరియు తన రాజ్యాధికారమును ఇతర మార్గాల్లో కూడా చూపించాడు. ఉదాహరణకు మార్కు 1:16-20లో, ఆయనను అనుసరించుటకు తమ ఇండ్లను, కుటుంబాలను, మరియు వ్యాపారమును విడిచిపెట్టుమని యేసు శిష్యులను ధైర్యముగా పిలచాడు. ఆయన యుక్తమైన సలహాలను మాత్రమే ఇవ్వలేదు; ఆయన జీవితమును-మార్చు స్పందనను కోరాడు. వాస్తవానికి, సువార్త వినేవారందరికీ ఇచ్చిన ఒకే విధమైన ఆజ్ఞ ఇది, మరియు ఒకే విధమైన స్పందనను ఆయన ఆశించుట కొనసాగించాడు. ప్రతి మానవుడు యేసుకు విధేయుడై, తమ జీవితాలను ఆయనకు సమర్పించుకొని ఆయన నడిపించిన చోటికి ఆయనను అనుసరించాలి.

బహుశా యేసు యొక్క అధికారమును గూర్చి ఎక్కువగా జ్ఞాపకముంచుకొనవలసిన ఉదాహరణ ఏమనగా మార్కు 2:3-12లో పక్షవాయువు గల వ్యక్తి యొక్క పాపములను యేసు క్షమించుట. కేవలము దేవుడు మాత్రమే పాపములు క్షమించగలడని యేసుకు మరియు ప్రతియొక్కరికి తెలుసు. అయితే అద్భుతముగా, దేవుని యొద్ద నుండి క్షమాపణ కోరుమని మానవునికి యేసు చెప్పలేదు; ఆయన అధికారముతో ఆ వ్యక్తి పాపములు క్షమించాడు. ఫలితముగా, ఈ ప్రకటన మానవుని విన్నపము యొక్క ధృవీకరణ మాత్రమే కాదు, కాని యేసు యొక్క రాజ్యాధికారమును కూడా ధృవీకరిస్తుంది. మానవుని యొక్క పాపములను క్షమించుట ద్వారా, దేవుని రాజ్యములో న్యాయము తీర్చడానికి ఆయనకు దైవిక అధికారము ఉన్నదని యేసు చూపించాడు. క్షమించిన వెంటనే ఆ వ్యక్తిని స్వస్థపరచిన పిమ్మట, ఆయన సందేశము నిజముగా నేరుగా దేవుని నుండి వచ్చినదని యేసు రుజువు చేశాడు.

మరియు వాస్తవానికి, పాపములను క్షమించగల యేసు అధికారము ఆయనను మనము వెంబడించుటకు ఒక కారణమైయున్నది. ఆయన ద్వారా, మన పాపములు క్షమించబడతాయి, తద్వారా మనము దేవునితో సమాధానపరచబడతాము. ఆయన శత్రువులుగా ఉండుటకంటే, ఆయన రాజ్యములో దాని ద్వారా వచ్చు నిత్య ఆశీర్వాదములన్నిటితో పాటుగా నిజాయితీగల పౌరులుగా ఉండవచ్చు,

విజయవంతుడైన రాజుగా యేసు యొక్క పాత్రను గూర్చి మనము చెప్పబోయే మూడవ విషయం ఏమనగా, ఆయన తన శత్రువులను జయించాడు.

## జయించబడిన శత్రువులు

యేసు యొక్క జీవితకాలములో అనేకమంది శత్రువులు ఉండిరి: ఆయనను వ్యతిరేకించిన యూదు నాయకులు, ఆయనను తిరస్కరించిన అవిశ్వాసులు, ఆయన వెళ్లగొట్టిన దయ్యములు, మరియు ఇతర శత్రువులు కూడా. మరియు ఆయన తన శత్రువులతో వివాదించిన ప్రతి సంఘటనలోను, ఆయనే గెలిచాడు. ఆయన వారి వాదములను ఓడించాడు; వారి పన్నాగాల నుండి తప్పించుకున్నాడు; ప్రజలను తమ బాధల్లో నుండి విడిపించాడు. తన సొంత ఉద్దేశాలను నెరవేర్చుటకై ఆయన వారి పన్నాగాలను కూడా ఉపయోగించుకున్నాడు, పాపము కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకై తనను సిలువ వేయుటకై ఆయన వారిని అనుమతించెను. యేసు నిజముగా మెస్సీయ అని, దేవుని రాజ్యమును భూమిమీదికి తెచ్చు దావీదు రాజని ఈ విజయాలన్నియు రుజువు చేశాయి.

మార్కు తరచుగా నమోదు చేసిన ఒక శత్రు సమూహము ఏమనగా దయ్యములు. వాస్తవానికి, ఏ ఇతర సువార్త రచయిత కంటే కూడా దయ్యములపై మరియు సాతాను తంత్రములపై యేసు అధికారమును అధికముగా ఉద్ఘాటించినది మార్కు సువార్తయే. దయ్యములపై యేసు యొక్క నియంత్రణ వైపుకు తన శ్రోతల దృష్టిని మార్కు మళ్లించాడు.

యేసు మరియు దయ్యముల మధ్యగల ఈ వివాదము యేసు దేవుని రాజ్యమును తెచ్చాడనుటకు రుజువుగా ఉన్నదని మార్కు యొక్క అభిప్రాయము. రాజ్యము యొక్క ఉనికి శ్రమలు లేని సమాధాన జీవితమును సూచించదు. భిన్నముగా, యేసు యొక్క రాజ్యము యుద్ధము చేయుటకు మరియు తుదకు దుష్ట రాజ్య దయ్యపు శక్తులను ఓడించడానికి వచ్చెనని ఇది సూచిస్తుంది. రోములో ఉన్న క్రైస్తవులకు, దీని అర్థమేమిటంటే వారి శ్రమ సుదీర్ఘ ఆత్మీయ యుద్ధములో ఒక భాగముగా ఉంది. కొంతకాలము వారు శ్రమబొందినను మరియు హింసించబడిననూ, వారు జయించబడుతున్న ప్రక్క ఉన్నారు మరియు ఒక దినమందు వారికి సంపూర్ణ విజయము ఉంటుంది. నేడు మన విషయంలో కూడా ఇదే నిజం.

దయ్యములపై యేసు అధికారము ఎంత అద్భుతముగా ఉందో, మరణముపై ఆయన గొప్ప విజయము కూడా అంతే అద్భుతముగా ఉంది, 1 కొరింథీ. 15:26లో పౌలు దీనిని "కడపటి శత్రువు" అని పిలిచాడు. మనము చూచినట్లుగా, యేసు మరణించక ముందు తన మరణము తన విజయానికి మార్గమని పదే పదే ఆయన తన శిష్యులకు వివరించాడు. మరణము ఒక శత్రువు. అయితే యేసు ఈ శత్రువును ఓడించి తన సొంత ఉద్దేశాల కొరకు దీనిని ఉపయోగించుకుంటాడు. ఒక ఉదాహరణగా, మార్కు 14:24-25లో ప్రభురాత్రి భోజన సమయములో యేసు తన శిష్యులకు ఎలా హామి ఇచ్చాడో వినండి:

> అప్పుడాయన "ఇది నిబంధన విషయమై అనేకుల కొరకు చిందింపబడుచున్న నా రక్తము." "నేను దేవుని రాజ్యములో ద్రాక్షా రసము క్రొత్తదిగా త్రాగుదినమువరకు ఇకను దానిని త్రాగనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (మార్కు 14:24-25).

సాధువైన గొర్రెల కాపరిగా, నిరుత్సాహముకు కారణము కాకుండా, ఆయన మరణము పాపము మరియు దాని పరిణామాలపై దేవుని నిబంధనా విజయముగా ఉంటుందని యేసు వాగ్దానము చేశాడు. ఇది తన శిష్యులతో పంచుకునే చివరి భోజనము కాదని కూడా యేసు వాగ్దానం చేశాడు. జరుగవలసిన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

భయంకరమైన విషయాలు జరిగిన తరువాత – ఆయన పట్టబడుట, తీర్పులు, శ్రమ మరియు మరణము – ఆయన రాజ్యము మహిమతో వచ్చినప్పుడు ఆయన మరల వారితో త్రాగుతాడు. ప్రాచీన ప్రపంచములో మార్కు వాస్తవిక శ్రోతలు మొదలుకొని పలు యుగములలో సంఘము వరకు కూడా, మనము పాలుపొందు ప్రభురాత్రి భోజన వేడుకలు క్రీస్తు విజయము మన శ్రమలన్నిటిని తుదకు అధిగమిస్తుందని మనకు జ్ఞాపకం చేస్తుంది. ఒక దినమున, యేసుతో కూడా జయముగల భోజన వేడుకను జరుపుకొను బహుమానం మనకు ఇవ్వబడుతుంది.

ఆయన సిలువ, మరణము, మరియు సమాధిలో ఆయన మనలను పాపము నుండి విడిపించుటకు కొంతకాలం మరణముకు ఆయనపై అధికారమును యేసు అనుమతించాడు. అయితే యేసు ఆ అధికారము యొక్క ఆధీనములో ఉండలేదు. ఆయన పునరుత్థానములో, సందేహము లేకుండా తాసే క్రీస్తని, దేవుడు తన రాజ్యాన్ని పునర్నిర్మించడానికి పంపిన మెస్సీయ రాజు తానేనని రుజువు చేస్తూ మరణమును కూడా ఓడించాడు.

యేసు రాజుగా ఉండుటకు వచ్చినట్లైతే, ఆయన విఫలమయ్యాడని దాని అర్థమా? ప్రతి యుగములోనూ అనేక క్రైస్తవులను కలవరపెట్టినట్లుగానే ఈ ప్రశ్న హింసించబడుతున్న మార్కు శ్రోతలను కలవరపెట్టి యుండవచ్చు. యేసు భూమిపై ప్రస్తుతము పాలించుటను మనము చూచుటలేదు. మెస్సీయ రాజు నెరవేర్చవలసిన వాటన్నిటిని ఆయన నెరవేర్చినట్లు ఇక్కడ కనిపించదు.

> మార్కు సువార్తలో, మొదటి సగభాగములో, యేసు రాజత్వము గూర్చి బలముగా ఉద్ఘాటించబడింది, కావున బలహీనతపై యేసు తన అధికారమును ప్రదర్శించాడు. ప్రకృతిపై తనకు అధికారము కలదని కూడా ఆయన చూపించాడు. తన చుట్టూ అనుచరుల సమూహమును ఏర్పాటు చేయగలనని ఆయన చూపించాడు. దైవికమైన-రాజు మన మధ్య చేయగలడని నీవు ఆశించిన ప్రతి విషయమును కూడా ఆయన చేస్తాడు. ప్రత్యేకముగా మార్కు సువార్తలో, శిష్యులు గ్రహించుటకు కష్టముగా భావించిన ఆశ్చర్యము ఏమనగా, యేసు వారి మనస్సుల్లో నిదానముగా ఉదయించుచుండగా, తానే రాజని నొక్కి చెప్పడం ద్వారా, తాను తిరస్కరించబడుదునని, శ్రమపడుదునని మరియు మరణించుదునని చెప్పుట కొనసాగించడం. మరియు ఆరంభములో రాజు ఒక పరిచారకునిగా వారి మధ్యకు వచ్చిన ఆలోచనను వారు గ్రహించుటకు కష్టముగా భావించారని నా ఆలోచన, కాని వాస్తవానికి, రానున్న మెస్సీయను గూర్చిన ప్రవచనాలను చూచి వారు గ్రహించగలిగారు, రానున్న మెస్సీయను గూర్చి మాట్లాడు యెషయా 53 వంటి వాక్యభాగాలను నీవు ఒక చోట పెట్టవచ్చు, కాని అవి ఆయన శ్రమపొందుతాడు మరియు మరణిస్తాడు అని కూడా మాట్లాడుతున్నాయి. మానవ పాపము కొరకు క్రయధనము చెల్లించడానికి మరియు మానవాళి పాపముల కొరకు ప్రాయశ్చిత్తముగా తన ఘనతను ప్రక్కనపెట్టి సిలువలో వెల చెల్లించడానికి వాటిని చేశానని యేసు నమ్మాడు. కాని వాస్తవానికి, అది కథ ముగింపు కాదు ఎందుకంటే తరువాత క్రీస్తు మరణము నుండి తిరిగి లేచి పరలోకములో మహిమపరచబడి,

> సమస్త సృష్టిపై రాజుగా ఉండు స్థానమును అధిరోహించి, సజీవులకును మరియు మృతులకును తీర్పు తీర్చుటకు న్యాయాధిపతిగా ఆయన వస్తాడు.
>
> డా. సైమన్ వైబర్ట్

మొదటి శతాబ్దములో అనేకమంది ఊహించిన విధమైన మెస్సీయ కాదు యేసు, మరియు నేడు అనేకమంది ప్రజలు ఆశించుచున్న మెస్సీయ కూడా కాదు ఆయన. ఆయన శ్రమనొందుచున్న పరిచారకునిగా జీవించాడు, మరియు ఈ విధముగానే చేయుమని ఆయన తన రాజ్య ప్రజలను పిలచాడు. మార్కు 4లోని విత్తువాని ఉపమానము మరియు ఆవగింజ ఉపమానములో, హింస ద్వారా తన అనుచరులు శ్రమపడతారని, మరియు తన రాజ్యము ఓడించబడుతున్నట్లుగా కనిపిస్తుందని యేసు బోధించాడు.

కొందరిలో రాజ్య వాక్యము వేరుపారి ఫలిస్తుందని కూడా ఆయన బోధించాడు. విధేయతతో వారు దేవుని రాజ్యమును హత్తుకుంటారు. వారు యేసును వెంబడిస్తారు, మరియు దేవుని రాజ్యమును అభివృద్ధి చేస్తారు.

రాజ్యము తాత్కాలికముగా ముసుకు వేయబడింది; అది నిదానముగా అభివృద్ధి చెందుతుంది; అది శత్రును అనుభవిస్తుంది కూడా. అయితే తుదకు, దేవుని రాజ్యము దాని సంపూర్ణతతో వస్తుంది. మార్కు 4:22లో యేసు చెప్పినట్లుగా:

> రహస్యమేదైనను తేటపరచబడకపోదు; బయలుపరచ బడుటకే గాని యేదియు మరుగుచేయబడలేదు (మార్కు 4:22).

తన వాస్తవిక శ్రోతలకు మరియు మనకు మార్కు ఇచ్చు సందేశం స్పష్టముగా ఉంది. దేవుని రాజ్యము మర్మముగా అభివృద్ధి చెందుతుంది, హింస, శ్రమ మరియు శత్రువులకు వ్యతిరేకముగా పోరాడుతుంది. అయితే దేవుని కాలక్రమ పట్టిక ప్రకారంగా అది నిశ్చయముగా పెరుగుతుంది. దేవుని రాజ్యము మరియు యేసు పరిచర్య ఆపివేయబడవు. ఒక దినమున, యేసు ఆరంభించిన దానిని ముగించడానికి తిరిగి వస్తాడు. ఆయన చివరిగా మరియు పరిపూర్ణముగా ఆయన శత్రువులనందరినీ ఓడిస్తాడు మరియు అంతములేని నిత్యజీవపు చివరి దశలోకి పవేశిస్తూ మనము మహిమపరచబడతాము, ఆ సమయములో, నేరవేర్చబడని పాత నిబంధన ప్రవచనమంటూ ఏమి ఉండదు. ఆయన సమస్తమును నేరవేర్చును.

## ముగింపు

ఈ పాఠములో, మార్కు గ్రంథకర్తృత్వము, ఆయన వాస్తవిక శ్రోతలు మరియు వ్రాయుటకు గల ఉద్దేశమును పరిగణిస్తూ మార్కు యొక్క నేపథ్యమును మనము చూశాము. ఆయన సువార్త యొక్క ఆకృతి మరియు విషయ సూచికను మనము అన్వేషించాము. మరియు దాని యొక్క రెండు ప్రధాన

అంశాలను దృష్టించాము: శ్రమనొందుచున్న దాసునిగా మరియు జయశాలియైన రాజుగా యేసు యొక్క గుర్తింపు. మనస్సులో ఈ ఆలోచనలతో మనము ఈ సువార్తను చదివినట్లైతే, మార్కును మనము మరింత అర్థము చేసుకొని ఆధునిక ప్రపంచములోని మన జీవితాలకు మరింత ఉత్తమముగా దానిని అనువర్తించుకోవడం మనం కనుగొంటాము.

ఎల్లప్పుడు ఇతర సువార్తల్లో ఉద్ఘాటించబడని యేసు వ్యక్తిత్వము మరియు పరిచర్యను గూర్చి మార్కు సువార్త ఎత్తి చూపుతుంది. యేసును శక్తివంతునిగా, బలవంతునిగా, ఆయన పరిసరాల్లో చురుకైన యజమానునిగా అది చూపిస్తుంది. అయితే, ఆయన శక్తివంతుడైయుండి శ్రమననుభవించుచున్న సేవకుని పాత్రను ఇష్టపుర్వకముగా అంగీకరించాడని కూడా అది చూపిస్తుంది. మన ప్రభువు యొక్క మాదిరికి వివిధ ప్రతిస్పందనలను మార్కు మనకు జ్ఞాపకం చేస్తున్నాడు. యేసు పాదముల యొద్ద ఆశ్చర్యముతో సాగిలపడాలి, మౌనముగా ఆయన మాటను వినాలి, మరియు తీవ్రమైన విధేయత ద్వారా ఆయన మాటలకు స్పందించాలని మార్కు కోరుతున్నాడు. యేసు చేసిన రీతిగానే, మనము కూడా దేవుని రాజ్యము కొరకు ఇష్టముతో బాధలను అనుభవించాలని ఆయన కోరుచున్నాడు. యేసు సిలువ ద్వారా ఆయన శత్రువులను గెలిచినప్పుడు, ఆయన మనకొరకు విజయమును భద్రపరచాడని తెలుసుకొని మనము ప్రోత్సహించబడాలని ఆయన కోరుచున్నాడు. మరియు ఆయన రాజ్యము సంపూర్ణతలో ఆ విజయమును మనకిచ్చుటకై యేసు మహిమతో వచ్చు దినము వరకు ఆ నిరీక్షణలోనే మనము కొనసాగుతాము.